సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 187

బుధవారం | 30 ఏప్రిల్ 2025 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ తదియ సా.6.23, రోహిణి రా.8.27 వరకు, వర్జ్యం మ.12.56 నుంచి 2.26 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.27 వరకు

## లాభాల్లో స్టాక్ మర్కెట్‌లు



5లో

● కొనుగోళ్లకు మొగ్గు చూపని ఇన్వెస్టర్లు మార్కెట్‌లు ● 70 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● 7 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ ● 2 శాతానికిపైగా పెరిగిన రిలయన్స్, టెక్ మహీంద్రా

## అమరావతిలో మారుతున్న సమీకరణలు



2లో

● కొత్తగా 11 గ్రామాల్లోని రైతుల నుంచి భూములు తీసుకునే దిశగా ప్రభుత్వ నిర్ణయం ● రైతులు అంగీకరిస్తే భూ సమీకరణ లేకుంటే భూ సేకరణ ● వారం రోజుల్లోపు నోటిఫికేషన్

## సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం



వివరాలు-6లో

● పహల్గాం దాడి అనంతరం నెలకొన్న పరిస్థితులపై ప్రత్యేక సమావేశం ● పాల్గొన్న సీడీఎస్, రక్షణమంత్రి ఎన్ఎస్ఏలు : ప్రధాని నరేంద్రమోడీ

### సమయం పరిమితం

# లక్ష్యాలు విశాలం

● పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా భారతావని ● పరిశోధనలు మరింత వేగవంతం కావాలి ● మన విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలి ● యువతను అన్నింటా సిద్ధమయ్యేలా తీర్చిదిద్దాలి ● యువక్ కాన్‌కేవ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

భారతదేశాన్ని అభివృాద్ధి చెందిన దేశంగా మార్చడానికి 25 సంవత్సరాల ప్రణాళిక రూపురేఖలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువక్ కాన్క్లేవ్లో ప్రదర్శించారు. పరిశోధన మరియు ఆవిష్కరణలను వేగవంతం చేయడం, విద్యా వ్యవస్థను మెరుగుపరచడం మరియు యువతను సిద్ధం చేయడంపై ఆయన నొక్కి చెప్పారు. ఈ సమయంలో, మనకు పరిమిత సమయం ఉందని మరియు లక్ష్యాలు పెద్దవని కూడా ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితి కోసం నేను ఇది చెప్పడం లేదు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, మనకు పరిమిత సమయం ఉందని, లక్ష్యాలు పెద్దవని అన్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితి గురించి తాను మాట్లాడటం లేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.



6లో

## రిజర్వేషన్ల లెక్క తేల్చాలి



● బీసీ రిజర్వేషన్ 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి ● ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి జాతీయ బీసీ సంక్షేమ సంగం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య

వివరాలు-3లో

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన

# ఎస్ఎల్‌బీసీ సమావేశం

● 2025-26కు రూ.6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ ● గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక ● రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి ● అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన ● ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : సీఎం చంద్రబాబు నాయుడు



నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృాద్ధి, సంపద సృాష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృాష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృాషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు.

వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### జనసేన ఆధ్వర్యంలో పహల్గాం

## అమరులకు నివాళులు

బాధిత కుటుంబానికి రూ.50 లక్షల సహాయం



● పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళి అర్పించిన పవన్ కళ్యాణ్ ● దాడిలో మరణించిన మధుసూదన రావు కుమారుడి మానసిక స్థితిపై తీవ్ర ఆవేదన ● తన కుమారుడి అనుభవంతో పోల్చిన ఉప ముఖ్యమంత్రి పవన్

వివరాలు-2లో

### ఆపరేషన్ కగార్‌పై మంత్రి

## సీతక్క రియాక్షన్

ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని మంత్రి సీతక్క సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు.




3లో

### సమ్మెపై ఆర్టీసీ జేఏసీ ప్రకటన




3లో

తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మె తేదీని ప్రకటించింది. అయితే తమ సమస్యలపై వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మే 5వ తేదీ ఆర్టీసీ కార్మికులంతా కవాతు నిర్వహిస్తారని ప్రకటించింది.

### తాత, ముత్తాతల భూములను

# ధరణి భూతం కొల్లగొట్టింది

● కేసీఆర్ ఎన్ని దొంగ ఏడ్పులు ఏడ్చినా మా అభివృద్ధి ఆగదు ● భూ భారతితో యాజమాన్య హక్కుల్లో తప్పుల సవరణ ● ఇంతవరకు 3400 దరఖాస్తుల స్వీకరణ ● ఆగస్టు 15 నాటికి భూ సమస్యలకు పరిష్కారం ● రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

దరణి చట్టాన్ని తెచ్చి పేదలను, సామాన్యులను ఏడిపించిన కేసీఆర్కు ప్రజలు రెండు సార్లు శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టినందుకు దుఃఖం వస్తుందేమోనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. తండ్రులు, తాతలు ముత్తాతలు సంపాదించిన భూములను ధరణి భూతం కొల్లగొట్టిందని దుయ్యబట్టారు.



3లో

## అంతా ఇంతే!




ఉగ్రవాదుల ఆచూకీ తెలిపిన వారికి బంగారం బహుమతిగా ప్రకటిద్దాం సార్

### సమస్యల సత్వర

## పరిష్కారానికి కమిటీ



● కమిటీ చైర్మన్‌గా రఘురామకృష్ణంరాజు ● విశాఖలో జరిగిన తొలి సమావేశం ● ఎమ్మెల్యేకి ఫిర్యాదు ఇస్తే కమిటీలో చర్చ ● ఫిర్యాదు తీవ్రతను బట్టి అసెంబ్లీలో చర్చించే అవకాశం

వివరాలు-2లో

### తెలంగాణ ఉద్యమంలో బీసీలు

# జేఏసీ పెద్దన్న పాత్ర

● గల్లి నుండి ఢిల్లీ వరకు రగిలిన ఉద్యమంతోనే తెలంగాణ ● అందరూ కలిసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చింది ● మాజీ సీఎం కేసీఆర్ తాను ఒక్కడినే కొట్లాడి తెలంగాణ తెచ్చాననడం తప్పు ● బీసీ నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్‌లు కరివేపాకులా? ● కేసిఆర్ తీరుపై అమరవీరుల స్తూపం వద్ద జేఏసీ నేతల నిరసన

బారాస అధ్యక్షులు కేసీఆర్ తమపార్టీ రజతోత్సవ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని ఏ మాత్రం ప్రస్తావించకుండా ఉండడాన్ని నిరసిస్తూ ఉద్యమకారులు సికింద్రాబాద్ క్లాక్ టవర్, అమరవీరుల స్తూపం దగ్గర, కేసీఆర్ వ్యతిరేక నినాదాలు ఇస్తూ నిరసన వ్యక్తపరిచారు.



6లో

### నేడు పదో తరగతి

## పరీక్ష ఫలితాలు




7లో

● మధ్యాహ్నం 1 గంటకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి విడుదల ● మార్చి 21-ఏప్రిల్ 4 వరకు జరిగిన పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరు ● కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కు కూడా గ్రేడ్‌లు కేటాయింపు

### సముద్రతీరంలో

# బీచ్ ఫెస్టివల్స్

● మనసు దోచే రీతిలో మంగినపూడి బీచ్ ● నాలుగు రోజులపాటు నిర్వహణకు సన్నాహాలు ● పర్యాటకరంగ అభివృద్ధికి ప్రాధాన్యత ● 1500 కోట్ల పెట్టుబడులకు ఆస్కారం ● నయా అమరావతికి గేట్ వే కానున్న బందరు బీచ్ ● సముద్ర తీరాన్ని సందర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర

పర్యాటకుల మనసు దోచే రీతిలో మంగినపూడి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తామని రాష్ట్ర గనులు ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.మే నెలలో నిర్వహించనున్న మంగినపూడి బీచ్ ఫెస్టివల్స్ కు సంబంధించి మంగళవారం ఆయన సముద్ర తీరం లో పర్యటించారు.



2లో



# సమస్యల సత్వర పరిష్కారానికి కమిటీ

విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్: 'పిటిషన్ కమిటీ' .... దీని గురించి పెద్దగా ఎవరికి తెలియదు. ఎన్నో అధికారాలు ఉన్న ఈ కమిటీ చాలా కాలం గా మరుగునపడి ఉంది. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు చొరవతో ఈ కమిటీ వెలుగు చూసింది. ఈ కమిటీకి ఉపసభాపతిగా రఘురామ కృష్ణంరాజు వ్యవహరి స్తున్నారు. కమిటీలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, కొలతల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జగన్మోహన్రావు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. కమిటీ సమావేశానంతరం రఘురామకృష్ణంరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాజ్యాంగ వ్యవస్థలో ఇటువంటి కమిటీ ఉందని చాలామందికి తెలియదు. 1925లో పిటిషన్ కమిటీ ఏర్పాటు అయిందని చెప్పారు. పార్లమెంట్ వ్యవస్థలో ఈ కమిటీకి ఉన్నత స్థానం ఉందని, ఈ ఏడాది మే 22వ తేదీన కమిటీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతాయని ఆయన చెప్పారు.

ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని కృష్ణం రాజు వివరించారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు ఏ స్థాయిలోనూ పరిష్కా రం కాకుంటే, ఆ సమస్యను బాధితులు వారి వారి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఫిర్యాదు రూపంలో అందజేస్తే, సదరు ఎమ్మెల్యే ఆ ఫిర్యాదును నేరుగా పిటిషన్ కమిటీకి అందజేస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని అడ్రస్ చేస్తూ ఫిర్యాదులు పంపించాలని రఘురామ పేర్కొన్నారు.

ప్రజల నుం చి అందిన ఫిర్యాదులను ఆయా ఎమ్మెల్యేలు శాసనసభకు పంపిస్తారని, సమ స్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులను, ఫిర్యాదుదారులను పిలిపించి విచారిస్తామని చైర్మన్ రఘురామ తెలియజేశారు. ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులో పేరు, చిరునామా స్పష్టం గా పొందుపరచాలని సూచించారు. తమకు అందిన ఫిర్యాదులు పరిశీలించి, తగు నిర్ణయం తీసుకున్న తర్వాత నివేదిక ఇస్తామని కృష్ణంరాజు వివరించారు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఎల్బీసీ సమావేశం

**● 231వ ఎస్ఎల్బీసీ సమావేశం ● 2025-2026కు రూ.6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ ● గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక ● రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి ● అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన ● ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : సీఎం చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే... మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాల యంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినంది ంచారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహి ళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్బీసీ సమావేశాలు:**

తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చా మని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారా యని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి :**

డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎం ఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం :**

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు :**

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్లు తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

**లక్ష్యాన్ని మించి క్రెడిట్ ప్లాన్ అమలు :**

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి.

**వ్యవసాయరంగం :**

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

## పర్యాటక శాఖ మంత్రి
# దుర్గేష్‌కు అరుదైన గౌరవం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు కేంద్రం నుండి అరుదైన గౌరవం దక్కింది. వియత్నాంలోని హోచిమిన్హ్ నగరంలో మే 1 నుండి 6వ తేదీ వరకు జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమానికి భారత దేశం నుండి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు)ప్రదర్శించే నిర్వహణ బాధ్యతలను కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అప్పగిస్తూ పీఎంవో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ న్యూఢిల్లీ నుండి భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో తీసుకెళ్లనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హోచిమిన్హ్ నగరంలో ప్రదర్శించనుంది. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుండి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన తర్వాత మంత్రుల బృందం భారత్ తరలించనుంది. పీఎంవో ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తనకు లభించిన అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో
# పహల్గాం అమరులకు నివాళులు



ఏపీ బ్యూరో, ప్రతినిధి: మంగళగిరి సి.కె . కన్వెన్షన్ హాల్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అమరులకు నివాళులు కార్యక్రమమునకు ఏపి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ తరఫున 50 లక్షలు రూపాయలు విరాళం ప్రకటించి అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల మీద కనికరమవసరం లేదు నిర్దాక్షంగా చంపి వేయాలి. మన దేశానికి సహనము ఎక్కువైపోయింది అతి సహనం కూడ మంచిది కాదు, ఉగ్రవాదులు కేవలం హిందువులను టార్గెట్ చేసి చంపారు కొంతమంది నాయకులు ఇది మాట్లాడడానికి ఇబ్బంది పడుతున్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోది పాకిస్తాన్ పై తీసుకుంటున్న నిర్ణయాలకి కుల, మతాల, పార్టీలకు అతీతంగా ఆసరాగా ఉండాలి అన్నారు. కొంతమంది నాయకులు టీవీ డిబేట్లో కూర్చొని పాకిస్తానీ ప్రేమిస్తున్నామన్నారు మీరు అంతగా ప్రేమిస్తే పాకిస్తానికే వెళ్లిపోవాల్సిందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ రాష్ట్ర నాయకులు పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు.

# అమరావతిలో మారుతున్న సమీకరణలు

**● రెండో దశలో 44,676 ఎకరాలలు ● కొత్తగా 11 గ్రామాల్లోని రైతుల నుంచి భూములు తీసుకునే దిశగా ప్రభుత్వ నిర్ణయం ● రైతులు అంగీకరిస్తే భూ సమీకరణ లేకుంటే భూ సేకరణ ● వారం రోజుల్లోపు నోటిఫికేషన్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో రోజుకో విధంగా సమీకరణలు మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తమ ఆర్థిక పరిస్థితులు అనూహ్యంగా మారిపోతాయని రాజధాని గ్రామాల ప్రజలు భావించారు. అదే విధంగా భూముల ధరలు పెరిగాయి. ఎకరా భూమి ధర కోట్లలోనే పలుకుతుంది. కొనుగోలు, అమ్మకాలు కూడా పెరిగాయి. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వం రైతుల నుంచి సమీకరించిన భూములను పంపిణీ చేస్తుం టంతో నిర్మాణాలు పెరిగే పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థి తులను గమనించిన రాజధాని గ్రామాల రైతులు భూముల ధరల ను అనూహ్యంగా పెంచేశారు. కోర్ కేపిటల్ ప్రాంతాల్లోని భూముల ధరలు సామాన్యులు ఊహించని రీతిలో చెబుతు న్నారు. ఈ నేపథ్యంలోనే రాజధాని అమరావతి విస్తరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పుడున్న 54 వేల ఎకరాలకు తోడు అదనంగా 44,676 ఎకరాలు సమీకరించనున్నది. దీని కోసం మూడు మండలాల పరిధిలో 11 గ్రామాలను గుర్తించారు. కొత్తగా సేకరించే గ్రామాలతో కలిపి రాజధాని ప్రాంతం మొత్తం లక్ష ఎకరాలకు చేరుకుంటుంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు సమీకరణకు నోటిఫికేషన్ ఇవ్వగానే సిఆర్‌డిఏ సమీకరణ ప్రక్రియ చేపట్టనుంది. తొలి విడత రైతుల నుంచి భూములను సమీకరించిన విధంగా రెండో విడత కూడా సమీకరణ విధానాన్ని అమలు పరచనున్నది. అయితే రాజధాని రెండో విడత విస్తరణ కార్యక్రమానికి కొన్ని గ్రామాల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. తొలివిడత రైతుల నుంచి సేకరించిన భూముల రైతులకు ఇంకా పూర్తి స్థాయి న్యాయం జరగలేదని, ఆ రైతులకు కేటాయించిన భూములను ఇప్పటి వరకు గ్రౌండ్ లెవిల్ ల్లో స్వాధీనం చేయలేదని, రేటు ఎక్కువ పలుకుతున్న ప్రస్తుత తరుణంలోనే వాటిని అమ్ముకోడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. భూములు, స్థలాలను కొను గోలు చేసే వ్యక్తులు తమ భూములను ఏ గ్రామాల్లో వస్తాయో గ్రౌండ్ మీద చూపించాలని అడుతున్నారు. అయితే ప్రభుత్వం ఇంత వరకు లే అవుట్లు వేసి రైతులకు ఆ స్థలాలను కేటా యించకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోతున్నాయి. దీనితో తొలి విడత రైతుల్లోనే కొంత వ్యతిరేకత కనపడుతుంది.

**పూర్తిగా సుముఖంగా లేని రైతులు**

రెండో విడత విస్తరణ చేయాలనుకున్న గ్రామాల్లోని రైతులు కూడా పూర్తిగా సుముఖంగా లేరు. కొందరు వ్యతిరేకత వ్యక్తం చేయడంతో మంత్రి నారాయణ ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని స్పష్టం చేస్తున్నారు. రాజధానిలో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం జరగాలన్నా, ఇతర అంతర్జాతీయ పరిశ్రమలు రావాలన్నా విస్తరణ తప్పదని చెబుతున్నారు. సహకరించిన రైతులకు మంచి భవిష్యత్ ఉంటుందని, వచ్చేరోజుల్లో భూముల ధరలు అధికంగా పెరగడమే కాకుండా దేశం గుర్తించే రాజ ధానిలో స్థిరనివాసం ఏర్పరుచుకోవచ్చని నచ్చచెబుతున్నారు. ప్రభుత్వ ప్రతిపాదనలకు అంగీకరించకపోతే భూసేకరణ చేపట్టే ందుకు కూడా ప్రభుత్వం వెనుకంజ వేయదని చెబుతున్నారు. అలా జరిగితే రైతులు నష్టపోతారని చెబుతున్నారు. భూ సమీకరణ కంటే భూ సేకరణకు నష్టపరిహారం తక్కువగా వస్తుందని, అదే జరిగితే రైతులు నష్టపోతారని చెబుతున్నారు. రైతులు స్వచ్ఛంధంగా భూములు ఇవ్వకపోతే నిర్బంధంగా భూ సేకరణ చేయక తప్పదని చెప్పకనే చెబుతున్నారు. అయితే ప్రధాని మోది రాక రాజధాని గ్రామాల ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తున్నది.

# గుల్లలమోదలో డిఆర్‌డిఓ కేంద్రం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డి ఆర్ డి ఓ కేంద్రం జిల్లాలోని గుల్లల మోదలో ఏర్పాటు కావడం జిల్లాకే కాకుండా రాష్ట్రానికే గర్వకా రణమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొ న్నారు. మంగళ వారం ఉదయం నాగాయలంక మండలంలోని గుల్లల మోద డి ఆర్ డి ఓ క్షిపణి పరీక్ష కేంద్రంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. ప్రధానమంత్రిచే ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షణకు అవసరమైన ఏర్పాట్లు పాటించవలసిన భద్రత ప్రమాణాలు గురించి వారు అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే మే నెల 2 వ తేదీన భారత ప్రధానమంత్రి అమరావతి రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించేందుకు వస్తున్నారన్నారు. అందులో భాగంగా గుల్లల మోద లోని డిఆర్డిఓ కేంద్రాన్ని వర్చువల్ గా ప్రధానమంత్రి ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఇందు కోసం ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నామని ఆ కార్యక్రమం స్థానిక ప్రజలు చూసే విధంగా ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అధికారికంగా సమాచారం అందాల్సి ఉందనీ అది అందాక ఏర్పాట్లు పూర్తిగా చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకమైన డి ఆర్ డి ఓ కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించడం రాబోవు రోజుల్లో జిల్లాకు ఒక గొప్ప వరమన్నారు.

# సముద్రతీరంలో బీచ్ ఫెస్టివల్స్

**● మనసు దోచే రీతిలో మంగినపూడి బీచ్ ● నాలుగు రోజులపాటు నిర్వహణకు సన్నాహాలు ● పర్యాటకరంగ అభివృద్ధికి ప్రాధాన్యత ● 1500 కోట్ల పెట్టుబడులకు ఆస్కారం ● నయా అమరావతికి గేట్ వే కానున్న బందరు బీచ్ ● సముద్ర తీరాన్ని సందర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటకుల మనసు దోచే రీతిలో మంగినపూడి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తామని రాష్ట్ర గనులు ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.మే నెలలో నిర్వహించనున్న మంగినపూడి బీచ్ ఫెస్టివల్స్ కు సంబంధించి మంగళవారం ఆయన సముద్ర తీరం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బీచ్ ఫెస్టివల్స్ లో నిర్వహించబోయే నేషనల్ ఈవెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు . ఈ ఉత్సవాలను నాలుగు రోజులు పాటు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నమన్నారు. రెండు మూడు రోజుల్లో తుది రూపం వస్తుందన్నారు. పర్యాటకరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఈ బీచ్ ఫెస్టివల్స్ జరుగుతాయన్నారు. తద్వారా 1000 నుంచి 1500 కోట్ల రూపాయలు పెట్టుబడులు ఈ ప్రాంతానికి రావడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు . మంగినపూడి బీచ్ మచిలీపట్నం పోర్టు నయా అమరావతికి గేట్ వే కాబోతున్నాయన్నారు .ఇంతకుముందు 2018 లో బీచ్ ఫెస్టివల్స్ అత్యంత వైభవంగా నిర్వహించామని వాటిని మించిన రీతిలో ఈసారి ఫెస్టివల్స్ జరుగుతాయన్నారు.గత అయిదేళ్ళలో బీచ్ ఎంతో నిర్లక్ష్యానికి గురైందన్నారు. బీచ్ మూసేసినంత పని జరిగిందన్నారు. నాటి పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని మంగినపూడి బీచ్ కి పూర్వ వైభవం తెస్తామన్నారు. ఈ బీచ్ ఫెస్టివల్స్ లో కబాడీ , కయా కింగ్ వంటి నేషనల్ ఈవెంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు.మే 15 నుంచి 18 వరకు ఈ బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించాలనే తలంపుతో వున్నామన్నారు. రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ వస్తుందన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మచిలీపట్నం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. దానిలో భాగంగానే భారీ స్థాయిలో బీచ్ ఫెస్టివల్స్ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నమన్నారు. ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 980 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉండగా మంగినపూడి బీచ్ బెస్ట్ టూరిజం స్పాట్ కాబోతుందన్నారు. మంగినపూడి బీచ్ ప్రాముఖ్యతను తిరిగి సంతరింపజేసే విధంగా ఈ ఉత్సవాలు దోహద పడతా యన్నారు. కబాడీ, కయా కింగ్ వంటి నేషనల్ ఈవెంట్స్ ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణ కానున్నాయన్నారు. సమ్మర్ సీజన్ కావడంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు వారి మనోవికాసానికి తోడ్పడే విధంగా ఈ బీచ్ ఫెస్టివల్స్ ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం తో పాటు భారతదేశ దృష్టిని ఆకర్షించే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు .పర్యాటకులు కొత్త అనుభూతిని పొందే విధంగా ఈవెంట్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి రవీంద్ర



తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,మెప్మా పిడి సాయిబాబు ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరావు ,మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే
# అనుసంధానం ఎంతో అవసరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టి.జి భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై- బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నోడ్లకు రైల్ కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వే స్టేషన్ నుండి ఓబులవారిపల్లె- కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం నోడ్లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకుపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయనని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ. 55,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో ముఖ్యమని చెప్పారు.

# గిరిజన ప్రాంతాల్లో రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు

**● 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి వసతి కల్పించేందుకు కృషి ● 1100 అంగన్వాడీ కేంద్రాల్లో 53 కోట్ల రూ.లతో తాగునీటి సౌకర్యం ● 6 ఐటిడిఏల్లో ఒక్కొక్కటి కోటి రూ.ల ఖర్చుతో 6 గిరిజన బజారులు ఏర్పాటు చర్యలు ● ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక కంటెయినర్ ఆసుపత్రి ● రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఇప్పటి వరకూ గిరిజన ప్రాంతాల్లో 1300 కోట్ల రూ.లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.ఇప్పటికే పార్లమెంట్ భవనంలోను,రాష్ట్ర అసెంబ్లీ భవనంలోను అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తృత ప్రచారం కావించడం జరిగిందని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు 1000 కోట్ల రూ.లతో మారుమూల ప్రాంతాలన్నిటికీ మెరుగైన రహదార్లను అందుబాటులోకి తేనున్నట్టు పేర్కొన్నారు.అదే విధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతో పాటు,156 కోట్ల రూ.లతో పలు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి దోహదపడే తాగు,సాగునీరు, రహదార్లు, విద్య,వైద్య సౌకర్యాలపై అధికదృష్టి సారించడం జరిగిందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.గత ప్రభుత్వం సకాలంలో యుసిలను కేంద్రానికి పంపక పోడవంతో కేంద్రం నుండి నిధులు మంజూరు కాక ఆయా పనులన్నీ పెండింగ్లో ఉండేవని ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక కేంద్రంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తెచ్చుకో గలుగుతున్నామని అన్నారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అరకు, పాడేరులకు 550 కోట్ల రూ.ల కేంద్ర నిధులను మంజూరు చేయించారని ఆనిధులతో ఆనియోజకవర్గాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు కృషి జరుగుతోందన్నారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంలో భాగంగా 6 ఐటిడిఏల పరిధిలో 6 ఒక్కొక్కటి కోటి రూ.ల వ్యంతో సంచార గిరి బజారులను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. అదే విధంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల వైద్య సేవలకై ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక కంటెయినర్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.65 రకాల మందులతో కూడిన ఈకంటెయినర్ ఆసుపత్రుల ద్వారా ఆసుపత్రులు అందు బాటులో లేని గిరిజన ప్రాంతాల్లో వీటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

**రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత:మంత్రి సంధ్యారాణి**

రాష్ట్రంలో మహిళా శిశు సంమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని గత 10 నెలల్లో 1100 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా రాష్ట్రంలో 1100 అంగన్వాడీ కేంద్రాల్లో 53 కోట్ల రూ.లతో పౌష్టికాహారం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.నాణ్యమైన కోడిగ్రుడ్లు, చిక్కీలు,పాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సాయంతో మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగ్వాడీలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు 9,246 మరుగుదొడ్లు మరియు 11,403 తాగునీటి సౌకర్యాల నిర్మాణాల కోసం 52.68 కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు.422 అంగన్వాడి కార్యకర్తలు మరియు 1130 అంగన్వాడి ఆయాల పోస్టులు భర్తి చేయడం జరిగిందని చెప్పారు.అంతేగాక గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణీ వసతి గృహాలను కూడా అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు.10.5 కోట్ల రూ.ల వ్యయంతో 35 బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రులను పున:ప్రారంభించడం జరిగిందన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలకు పూర్తిగా అండగా నిలిచేందుకు జిల్లాకు ఒకటి వంతున 26 వన్ స్టాప్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని మంత్రి సంధ్యారాణి వివరించారు.

సూర్య
విజయవాడ
బుధవారం
30 ఏప్రియల్ 2025

సంపాదకీయం
editpage@suryaa.com

# గిగ్ వర్కర్ల భవిష్యత్తుకి భరోసా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 1, 2025 నాడు గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చట్టాన్ని ప్రవేశపెట్టనుంది.శ్రమ దినోత్సవాన్ని పురస్కరించు కుని ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడమేకాకుండా, దీని ద్వారా గిగ్ వర్కర్లకు అర్థవంతమైన హక్కులు, భద్రతలు కల్పించాలనే సంకల్పం ఉంది. ఈ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా నిలవనుంది.

గిగ్ వర్కర్లు అనేవారు సంప్రదాయ ఉద్యోగాలకు భిన్నంగా, తాత్కాలిక లేదా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేసే వృత్తి నిపుణులు. వీరు ఏ సంస్థకు పూర్తిగా అనుబంధంగా ఉండరు, కానీ ఒక ప్రత్యేక పనిని పూర్తిచేయడం ద్వారా పారితోషికాన్ని పొందుతారు. ఉదాహరణకు: ఫుడ్ డెలివరీ బాయ్స్ (స్విగ్గి ,జోమాటో )), క్యాబ్ డ్రైవర్లు (ఊబర్,ఓలా ), ఫ్రీలాన్సర్లు (డిజైన్, కంటెంట్ రైటింగ్), మరియు ఈ-కామర్స్ డెలివరీ ఏజెంట్లు (అమెజాన్,ఫ్లిప్ కార్ట్).

ఈ వర్గం ఉద్యోగుల సంఖ్య భారతదేశంలో గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వం కూడా 2020-21 ఆర్థిక సంవత్సర నివేదికలో, భారతదేశంలో 77 లక్షల మందికి పైగా గిగ్ వర్కర్లు ఉన్నారని పేర్కొంది. 2030 నాటికి ఈ సంఖ్య 2.3 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా.

కనీస వేతనం లేకపోవడం,శ్రమ రక్షణ లేకపోవడం,ఆరోగ్య రక్షణ లేకపోవడం,ఉద్యోగ భద్రత లేమి,సామాజిక గౌరవం లోపించడం,ప్రయాణ ప్రమాదాలు, లాభాలు ఎక్కువ ఉండకపోవడం ,కుటుంబ జీవితం ప్రభావితమవడంబీఇవన్ని గిగ్ వర్కర్ల ప్రధాన సమస్యలు. ఈ సమస్యలన్నీ గిగ్ వర్కర్ల జీవితాన్ని క్లిష్టంగా మార్చాయి. వారిని సాధారణ ఉద్యోగుల మాదిరిగా చూడకపోవడం వల్ల ఏ విధమైన భద్రతా వ్యవస్థలు అందుబాటులో లేవు.

గిగ్ వర్కర్ల రోజు ఉదయం ప్రారంభం నుంచి రాత్రివరకు రోడ్లమీదే ఉంటుంది. వారికి పని లేదు అంటే ఆదాయం లేదు. ఈ పని మీదే ఆర్థికంగా ఆధారపడే వారు ఎక్కువగా ఉన్నారు. ఖర్చులు పెరిగినా ఆదాయం స్థిరంగా ఉండదు. కష్టమైన పరిస్థితుల్లో కూడా కుటుంబ పోషణ కోసం పని చేయాల్సి వస్తుంది. కొత్తగా రంగంలోకి వచ్చే వారికి శిక్షణ లేకపోవడం వల్ల ప్రారంభంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. వాహన నిర్వహణ, పెట్రోల్ ఖర్చులు, ఆరోగ్య సమస్యలు తదితరాలన్నీ వారి జీవన ప్రమాణాన్ని దెబ్బ తీస్తున్నాయి.

కోవిడ్ సమయంలో డెలివరీ, క్యాబ్, మెడికల్ సప్లయ్ లాంటి సేవలకు డిమాండ్ పెరిగింది. ఈసమయంలో గిగ్ వర్కర్లు ముందుండి సేవలు అందిం చారు. కానీ తగిన ఆరోగ్య రక్షణ లేకపోవడం, సరైన పారితోషికం లభించక పోవడం వంటి సమస్యలు వారిని తీవ్రంగా ప్రభావితం చేశాయి. కోవిడ్ అనంతరం ప్రజలు ఆన్లైన్ సేవలపై ఎక్కువగా ఆధారపడడం వలన గిగ్ రంగం మరింత ప్రాముఖ్యత పొందింది. కానీ వర్కర్ల పరిస్థితులు మాత్రం మారలేదు.

ఇప్పటివరకు గిగ్ వర్కర్లకు స్పష్టమైన హక్కులు లేకపోవడమే ప్రధాన సమస్య. వారు 'ఉద్యోగులు'గా గుర్తించబడకపోవడం వల్ల చట్టపరమైన రక్షణలు లేవు. కానీ కొన్ని రాష్ట్రాలు (ఉదా: రాజస్థాన్) గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక నిధులను ఏర్పాటు చేశాయి. కేంద్ర ప్రభుత్వం కూడా శ్రమ కోడ్ల ద్వారా రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ లాంటి అంశాలపై దృష్టి సారించింది. కానీ అవి అమలులోకి రావాలంటే ఇంకా మార్గం ఉంది.

ఇప్పుడు తెలంగాణా ప్రభుత్వం వీరి కోసం ఈ మే 1,2025 న కొత్త బిల్లు అమలు చేయనుంది. ఈ కొత్త బిల్లు గిగ్ వర్కర్లకు పలు ప్రధానమైన హక్కు లను అందించనుంది:ప్రభుత్వ భరోసా నిధి,ఆరోగ్య బీమా,పింఛన్ పథకాలు, వేతన పారదర్శకత,వర్క్ టైం పరిమితులు,వాహన రక్షణ వంటి సౌకర్యాలు ఈ బిల్లు ద్వారా గిగ్ వర్కర్స్ కి లభించబోతున్నాయి. ఈ బిల్లు ద్వారా గిగ్ వర్కర్లను "శ్రామికులు"గా గుర్తించి, వారికి కనీస భద్రతలను కల్పించను న్నారు. ఇది ఒక చారిత్రాత్మక మలుపుగా నిలవొచ్చు.

సాంకేతికతపై అవగాహన,సమయ నిర్వహణ పట్ల శ్రద్ధ,వృత్తి పట్ల నిబద్ధత, సత్వరంగా పరిస్థితికి అనుకూలంగా మారగలిగే సామర్థ్యం,ఎక్కువ సమయం పని చేయగల మానసిక ధైర్యంబీగిగ్ వర్కర్స్ బలాలు. ఈ బలాలను గుర్తించి గౌరవించే సమయం వచ్చింది.

గిగ్ వర్కర్స్ పట్ల ప్రతి ఒక్కరి బాధ్యత ఉంది. కంపెనీలు, ప్రభుత్వాలు, మరి యు ప్రజలు. సమాజంగా వీరిని చిన్నచూపు చూడకుండా, గౌరవించాలి. సంస్థలు వీరి భద్రతను సమర్థవంతంగా చూస్తే, వారు మరింత నిబద్ధంగా పని చేయగలరు.

అమెరికా, యూరోప్ వంటి దేశాల్లో గిగ్ వర్కర్లకు కొన్ని దేశాలు ఉద్యోగ హక్కులు ఇస్తున్నాయి. భారతదేశంలో కూడా అలాంటి చట్టాలు అవసరం. ఇది ప్రపంచీకరణ యుగంలో సమానత్వం కోసం అవసరం.

భారతదేశంలో గిగ్ వర్కర్ల జీవితం కష్టాలమయం. కానీ వారికి సాయం చేయాలనే సంకల్పం వస్తే మార్పు సాధ్యమే. మే 1 న తెలంగాణా ముందుకు రానున్న బిల్లు ఒక మొదటి అడుగు మాత్రమే. దీన్ని సమర్థంగా అమలు చేయడం, గిగ్ వర్కర్లకు శ్రమ హక్కులు, గౌరవం కల్పించడం ద్వారానే దేశ అభివృద్ధిలో వారి పాత్రను గౌరవించవచ్చు.ఈ దిశగా ప్రభుత్వం, సంస్థలు మరియు సామాజిక సంస్థలు కలిసి పనిచేయాల్సిన సమయం ఇది. గిగ్ వర్కర్లకు ధైర్యం, భద్రత మరియు భవిష్యత్తు కల్పించడమే మన బాధ్యత.

ఈ చట్టం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కలిగే రాజకీయ లాభం కూడా చేకూరే ఆస్కారం ఉంది. డెలివరీ, క్యాబ్, ఫ్రీలాన్స్ వృత్తులవారి మద్దతు కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది.బలహీన వర్గాలకు పునరుజ్జీవనం కలిగించడంలో కాంగ్రెస్ నాయకత్వం కనబడుతుంది.ఇతర రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ఈ విధానాన్ని తీసుకెళ్లవచ్చు.రాహుల్ గాంధీ మొదలైన నాయకత్వానికి ఇది ప్రజల మధ్యలో వ్యాప్తి కలిగిస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఈ గిగ్ వర్కర్ల బిల్లు శ్రమదినోత్సవం రోజున ప్రజాస్వామ్యంలో శ్రామికుల హక్కులకు ఒక చిరునామాగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక చట్టం కాదు – ఇది లక్షలాది వర్కర్ల జీవన శైలిలో మార్పుకు తొలి అడుగు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చు, సామాజిక న్యాయాన్ని అమలు చేయవచ్చు. దీన్ని దేశ వ్యాప్తంగా ఒక నమూనాగా నిలబెట్టగలిగితే, కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నూతన ఊపునిస్తుంది. ఒక ముఖ్యమైన ప్రజాప్రాతినిధ్య నిబంధనను ఆవిష్కరించే దిశగా ఇది కీలకమైన అడుగు.

# చరిత్ర సృష్టించబోతున్న శుభాంశు శుక్లా!

■ చిన్నప్పటి నుంచే దేశసేవ పట్ల గాఢమైన ఆసక్తి ■ ఎన్నో యుద్ధ విమానాలను నడిపిన అనుభవం ఆతనిది ■ 2,000 గంటల ఫ్లయింగ్ అనుభవంతో అంతరిక్ష మిషన్కు ఎంపిక ■ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించే మొదటి భారతీయుడిగా రికార్డు ■ ఇది 1.4 బిలియన్ భారతీయుల కల" అంటూ హర్షాతిరేకం



తేజస్వి
హైదరాబాద్

శుభాంశు శుక్లా భారతదేశం నుండి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ ఎస్ ఎస్ )కి ప్రయాణించనున్న తొలి వ్యోమగామిగా చరిత్ర సృష్టించబోతున్నారు. ఆయన జీవన ప్రయాణం ఎంతో ప్రేరణాత్మకమైనది. ఉత్తరప్రదేశ్లోని లక్నోలో 1985 అక్టోబర్ 10న జన్మించిన శుభాంశు చిన్నప్పటి నుంచే దేశసేవ పట్ల గాఢమైన ఆసక్తి కలిగి ఉన్నాడు. కార్గిల్ యుద్ధం సమయంలో దేశానికి సేవ చేయాలని నిర్ణయించుకుని, కుటుంబానికి తెలియకుండా యు పి ఎస్ సి , ఎన్ డి ఎ పరీక్షకు దరఖాస్తు చేసి విజయవంతమయ్యాడు. అనంతరం నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్ డి ఎ )లో కంప్యూటర్ సైన్స్లో విద్యాభ్యాసం పూర్తిచేసి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ (ఎ ఎఫ్ ఎ )లో ఫ్లయింగ్ ట్రైనింగ్ పూర్తి చేశాడు.

శుభాంశు భారత వైమానిక దళంలో 2006లో ఫ్లయింగ్ ఆఫీసర్గా చేరాడు. వివిధ యుద్ధ విమానాలు, శిక్షణ విమానాలను నడిపే అవకాశాన్ని పొందాడు. ఎన్నో విమానాలను నడిపిన అనుభవంతో 2024 మార్చిలో గ్రూప్ కెప్టెన్గా పదోన్నతి పొందాడు. సుమారు 2,000 గంటల ఫ్లయింగ్ అనుభవాన్ని సమకూర్చుకున్న శుభాంశు, భారత వైమానిక దళంలో టెస్ట్ పైలట్గా ఉన్న అనుభవం అతడికి అంతరిక్ష మిషన్కు ఎంపికలో కీలకమైంది.

అంతరిక్ష ప్రయాణం కోసం శుభాంశు శుక్లా 2019లో ప్రారంభమైన వ్యోమగామి ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నాడు. ఈ ప్రక్రియలో ఎన్నుకోబడి, 2020లో రష్యాలోని యూరీ గగారిన్ కోస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్లో ప్రాథమిక శిక్షణను పూర్తి చేశాడు. తరువాత బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్లో ఎం టెక్ పట్టా పొందాడు. శుభాంశు శిక్షణ అనంతరం భారత్కు తిరిగి వచ్చి గగనయాన్ మిషన్లో భాగస్వామిగా ఎంపికయ్యాడు.

2024 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గగనయాన్ మిషన్లో పాల్గొనబోయే నాలుగు వ్యోమగాముల పేర్లను ప్రకటించగా, అందులో శుభాంశు శుక్లా ఒకరు. భారతదేశపు స్వతంత్ర మానవ అంతరిక్ష ప్రయాణానికి ఇది ఒక మైలురాయి. అయితే గగనయాన్ మిషన్ ప్రారంభానికి ముందే, అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ మరియు అనుభవం పొందేందుకు శుభాంశు, యాగ్జియం స్పేస్ సంస్థ నిర్వహిస్తున్న యాక్స్ -4మిషన్లో భాగంగా ఐ ఎస్ ఎస్ కి ప్రయాణించబోతున్నాడు.

యాక్స్ -4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష మిషన్. ఇది నాసా అనుమతితో యాగ్జియం స్పేస్ సంస్థ నిర్వహిస్తున్న నాల్గవ మిషన్. శుభాంశు శుక్లా ఈ మిషన్లో పైలట్గా సేవలు అందించనున్నాడు. ఆయనతో పాటు కమాండర్ పెగ్గీ విట్సన్, మిషన్ స్పెషలిస్టులు స్లావోష్ ఉజ్నాన్స్కీ-విస్నెవ్స్కీ (పోలాండ్) మరియు టిబోర్ కాపు (హంగేరీ) కూడా పాల్గొంటున్నారు. ఈ మిషన్ ద్వారా శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించే మొదటి భారతీయుడిగా నిలవనున్నారు.

యాక్స్ -4 మిషన్లో శుభాంశు కీలకమైన శాస్త్రీయ ప్రయోగాలను కూడా నిర్వహించనున్నాడు. మైక్రోగ్రావిటీ ప్రభావాలపై మానవ శరీర అధ్యయనం, స్పేస్ ఫార్మింగ్, సూక్ష్మజీవుల అభివృద్ధిపై ప్రయోగాలు చేపట్టనున్నాడు. ఈ ప్రయోగాల ఫలితాలు ఇస్రోతో పాటు నాసా, ఈఎస్ఎ వంటి అంతర్జాతీయ అంతరిక్ష సంస్థలకు ఉపయోగపడతాయి. ఈ అనుభవం ద్వారా గగనయాన్ మిషన్కు తగిన మార్గదర్శకత లభించనుంది.

వ్యక్తిగత జీవితంలో శుభాంశు శుక్లా డాక్టర్ కామ్నా శుభా శుక్లాను వివాహం చేసుకున్నాడు. ఆయన తండ్రి శంభు దయాల్ శుక్లా ప్రభుత్వ ఉద్యోగిగా, తల్లి ఆశా శుక్లా గృహిణిగా ఉన్నారు. కుటుంబం నుండి వచ్చిన మద్దతుతో, పట్టుదలతో శుభాంశు తన లక్ష్యాలను చేరుకున్నాడు. ఆయన "నా ప్రయాణం నా వ్యక్తిగత విజయం కాదు, ఇది 1.4 బిలియన్ భారతీయుల కల" అని చెప్పారు.

శుభాంశు శుక్లా జీవితం యువతకు గొప్ప ప్రేరణ. సాధారణ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చి, కృషితో, పట్టుదలతో, పట్టింపుతో ప్రపంచ అంతరిక్ష రంగంలో అగ్రశ్రేణిలో నిలిచే స్థితికి ఎదగడం నిజమైన గౌరవ విషయం. ఆయన జీవితం భారతదేశ యువతకు, అంతరిక్ష రంగంలో అవకాశాల గురించి కలలు కనే వారందరికీ ఒక మార్గదర్శకం. యాక్స్ -4 మిషన్లో పాల్గొనడం ద్వారా భారత్ అంతర్జాతీయ వ్యోమగామి వేదికపై తన స్థానాన్ని మరింత బలపరిచింది. గగనయా న్ మిషన్కు ఇది శుభదాయకమైన ప్రారంభం.

ఈ ప్రయాణం భారతదేశం గర్వపడే ఒక మైలురాయి మాత్రమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా భారతీయ ప్రతిభను చాటించే అరుదైన అవకాశం కూడా. శుభాంశు శుక్లా సాధించినది కేవలం ఒక వ్యక్తిగత విజయం కాదు-అది ఒక దేశం, ఒక కల, ఒక ఆశయానికి నిలిచిన విజయ గాథ. ఇతర దేశాల వ్యోమగాములతో కలిసి శుభాంశు అంతర్జాతీయ స్థాయిలో పనిచేయడం ద్వారా, మల్టీ నేషనల్ టెక్నికల్ సహకారం ఎలా ఉంటుందన్న దానిపై అనుభవాన్ని సేకరిస్తారు. ఇది %×ూ=ూ%కు, భారత ప్రభుత్వానికి విలువైన సమాచారంగా ఉంటుంది. అంతరిక్ష ప్రయాణానికి సంబంధించిన జీవశాస్త్ర, వైద్య, భౌతిక శాస్త్ర అంశాలపై ఆయన నిర్వహించే ప్రయోగాలు భారత శాస్త్రవేత్తలకు మేథోధోరణులుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా, మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో మన శరీరంపై జరిగే మార్పులు, అంతరిక్ష వ్యవసాయాన్ని గురించి చేసే ప్రయోగాలు భవిష్యత్ అంతరిక్ష నివాసానికి మార్గం చూపుతాయి.

ఇది ఒక వ్యక్తిగత గమ్యం మాత్రమే కాదు %-% ఇది ఒక జాతీయ గౌరవం. శుభాంశు శుక్లా జీవితం నేటి యువతకు, ముఖ్యంగా చిన్న పట్టణాల నుండి వచ్చే వారికి ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది: మీరు ఎక్కడ పుట్టారు అన్నది కాదు, మీరు ఎటు వెళ్లాలనుకుంటున్నారు అన్నదే ముఖ్యం. ఆయన కథ నేటి యువతలో "గగనతలల దిశగా ఊహలు పండించాలనే తలంపు"ను కలిగిస్తోంది.

అంతరిక్షం నేటికైతే శాస్త్ర విజ్ఞాన పరంగా మాత్రమే కాదు, జాతీయ గౌరవ పరంగా కూడా ఒక ప్రతీక. అలాంటి చోట ఒక భారతీయుడు తన సత్తా చాటడం, ఇతర దేశాల వ్యక్తులతో సమానంగా పనిచేయడం, భారత్ ప్రస్థానం ఎలా ఉన్నదో ప్రపంచానికి చూపడం అన్నదే ఈ మిషన్ వెనుక నిగూఢ అర్థం. శుభాంశు శుక్లా విజయాన్ని జరుపుకోవడం ద్వారా మనం నలుదిశలా నూతన ఆశయాలను పెంపొందించుకోవచ్చు. ఇది కేవలం ఒక వ్యోమగామి ప్రయాణం కాదు, ఒక నూతన భారత్ ఆశయాన్ని అర్థం చేసుకునే క్షణం.

# సింధూ నదిని ఆపితే పాక్ జనజీవనం అస్తవ్యస్తం

■ సింధు నది పరివాహక ప్రాంతంలో పాకిస్తాన్ జనాభాలో సగం ■ వ్యవసాయం, తాగునీటి అవసరాల కోసం ఆ నదే వారికి ఆధారం ■ ఒప్పందాలున్నా భారత్ కన్నా పాక్ నీటి వినియోగం ఎక్కువే ■ తాజా నిర్ణయంతో భారత్లో కసాగునీటి విస్తరణ, విద్యుత్ ఉత్పత్తి పెరుగుదల ఖాయం ■ దేశ ఆహార భద్రతను మెరుగుపరచడంలో సింధు జలాలు మరింత కీలకం



తరిగోపుల నారాయణస్వామి
9490738499

సింధు జలాలు భారతదేశం మరియు పాకిస్తాన్ దేశాల జీవనాధారాలు. హిమాలయ పర్వతాలలో జన్మించిన సింధు నది పంజాబ్, సింధ్ ప్రాంతాలను గమిస్తూ అరేబియా సముద్రంలో కలుస్తుంది. దీని ఉపనదులు జీలం, చెనాబ్, రవి, బియాస్, సుట్లెజ్ కలిసి విస్తృతమైన నదీ వ్యవస్థను రూపొందిస్తాయి. ఈ నదుల నీరు వ్యవసాయం, తాగునీటి అవసరాల కోసం భారతదేశం మరియు పాకిస్తాన్ రెండూ అధికంగా వినియోగిస్తున్నాయి. సింధు జలాల ప్రణాళిక రెండు దేశాల అభివృద్ధికి కీలకమైనది.

సింధు నది పరివాహక ప్రాంతంలో పాకిస్తాన్ జనాభాలో సుమారు 60 శాతం మంది నివసిస్తున్నారు. పాకిస్తాన్ మొత్తం వ్యవసాయంలో సింధు జలాలపై ఆధారపడే ప్రాంతం 80 శాతం వరకు ఉంటుంది. భారత దేశం లోనూ ప్రత్యేకంగా పంజాబ్, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు సింధు ఉపనదులపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారు. సింధు జలాలు లేకపోతే ఈ ప్రాంతాల్లో సాగు నష్టపోయి, ఆహార ఉత్పత్తి తీవ్రంగా తగ్గిపోతుంది.

1960లో సంతకం చేసిన సింధు జలాల ఒప్పందం ప్రకారం, ప్రధాన నదులు అయిన సింధు, జీలం, చెనాబ్ నదులపై పాకిస్తాన్ అధికారం పొందింది, ఉపనదులు అయిన బియాస్, రవి, సుట్లెజ్ నదులపై భారత్కు అధికారం లభించింది. భారతదేశం తన వాటాలోని నీటిని పూర్తిగా వినియోగించకపోవడం వలన పెద్దఎత్తున నీరు పాకిస్తాన్కు వెళ్లిపోయేది. ప్రస్తుతం భారత్ తన హక్కును వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టింది. పాకిస్తాన్కు భారత్ నీరు ఇవ్వడం తగ్గించినచో, అక్కడి వ్యవసాయ వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవచ్చు.

ఇటీవల భారతదేశం తన వాటాలోని సింధు జలాలను పాకిస్తాన్కు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ తరచుగా భారత్పై శత్రు ధోరణి అవలంబించడం, ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటి పరిస్థితుల దృష్ట్యా, భారత్ తన నీటి హక్కులను పూర్తిగా వినియోగించుకోవా లని నిర్ణయించింది. భారతదేశం ఇప్పుడు జలాశయాలు నిర్మించి, డ్యాములు ఏర్పాటు చేసి, సింధు జలాలను నిల్వ చేసుకునే ప్రణాళికలను వేగవంతం చేస్తోంది. ఈ నిర్ణయం వల్ల భారత్కు సాగునీటి విస్తరణ, విద్యుత్ ఉత్పత్తి పెరుగుదల వంటి ప్రయోజనాలు లభించనున్నాయి.

భారతదేశం తన వాటా సింధు జలాలను సక్రమంగా వినియోగించుకోవడం దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరిచే అవకాశం ఉంది. నూతన నీటి నిల్వ ప్రణాళికలు, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు, వ్యవసాయ ఆధారిత ప్రాజెక్టులు సక్రమంగా అభివృద్ధి చేయాలి. తాగునీటి అవసరాలను తీర్చడంలో, విద్యుత్ ఉత్పత్తి పెంపులో, దేశీయ ఆహార భద్రతను మెరుగుపరచడంలో సింధు జలాలు కీలక పాత్ర పోషించగలవు. సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా భారత్ జల వనరులను భవిష్యత్ తరాల కోసం సంరక్షించగలదు.

సింధు జలాల పరిరక్షణ మరియు వినియోగంపై భారతదేశం తీసుకుంటున్న కొత్త దిశ దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, జల వనరుల స్వావలంబనను పెంపొందించేందుకు కీలకమవుతోంది. హిమాలయాల నుంచి ప్రవహించే ఈ పవిత్ర నదులు భారతదేశ భవిష్యత్తుకు వెలకట్టలేని మన్నెం వనరులు. శాస్త్రీయ జలవనరుల నిర్వహణ, ప్రజల అవగాహన పెంపు, నదీ కాలుష్య నివారణ చర్యలు కలిసివచ్చినప్పుడు

# ప్రభుత్వాలనే ధిక్కరించే కార్పొరేట్ దిగ్గజాలు

■ వారి కొమ్ములు ఇట్టే వంచిన ఈయూ ■ నిబంధనలు ఉల్లంఘించడంతో భారీ ఎత్తున జరిమానాలు ■ పలు దేశాల్లో ప్రభుత్వాల నుండి అనేక రాయితీలు ■ ఆర్థికంగా , రాజకీయంగా బలపడుతున్న కార్పొరేట్లు ■ ప్రభుత్వాలనే శాసించే స్థితికి చేరుకున్న పరిస్థితి

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

ప్రపంచంలో గత కొన్ని సంవత్సరాలుగా ఓ అవాంఛనీయ పరిస్థితులు తలెత్తాయి. కొన్ని కార్పొరేట్ దిగ్గజ సంస్థలు,ఆయా దేశాల్లో ప్రభుత్వాల నుండి అనేక రాయితీలు పొందుతున్నాయి.కొద్దికాలం లోనే అవి లక్షల కోట్ల డాలర్లకు పడగలెత్తాయి.ఈ పరిణామాలు సంతోషించ తగ్గవే. అయితే ఈ కార్పొరేట్ సంస్థలు ఆ ప్రభుత్వ చట్టాలకు లోబడాల్సి ఉంటుంది.నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.కానీ ఈ కార్పొరేట్ శక్తులు ఆర్థికంగా , రాజకీయంగా బలపడి చివరికు ఆ ప్రభుత్వాలనే శాసించే స్థితికి చేరుకున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా టెక్ దిగ్గజాలైన యాపిల్, మెటా (ఫేస్బుక్)లపై డిజిటల్ మార్కెటింగ్ చట్టం (డీఎంఏ) ఉల్లంఘన కారణంగా యూరోపియన్ యూనియన్ (ఈయూ) భారీగా జరిమానాలు విధించింది. కొంత ధైర్యాన్ని చూపినట్టు చెప్పాలి. యాపిల్పై 570 మిలియన్ డాలర్లు (రూ.4,868 కోట్లకు పైగా) జరిమానా విధించగా, మెటాపై దాదాపు 230 మిలియన్ డాలర్లు (రూ.1,965 కోట్లు) జరిమానా విధించింది. వచ్చే జూన్ చివరినాటికి యాపిల్ తన యాప్ స్టోర్ నిబంధనలను ఈయూ చట్టాలకు అనుగుణంగా వెంటనే మార్చకపోతే ప్రతి రోజు వారీగా జరిమానాలు పడతాయని ఈయూ హెచ్చరించింది. గత సంవత్సరం నోటీసులు అందిన తర్వాత మెటా యాప్ స్టోర్లో మార్పులు చేసినందున, పాత తప్పులకు మాత్రమే ఇది జరిమానా విధించింది. అయితే, ఈయూ తమపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని యాపిల్, మెటా ఆరోపించాయి. వాస్తవానికి, ఈ జరిమానాలు కూడా తక్కువగానే ఉన్నాయని యూరప్ ప్రజల్లో భావన ఉంది.

గత సంవత్సరం, మ్యూజిక్ స్ట్రీమింగ్ రంగంలో నిబంధనలు ఉల్లంఘించినందుకు యాపిల్పై 2.05 బిలియన్ డాలర్లు (రూ.17,500 కోట్లకు పైగా), మెటాపై 900 మిలియన్ డాలర్లు (రూ.7,685 కోట్లు) జరిమానాలు విధించనున్నట్లు ఈయూ ప్రకటించింది. సంస్థల వివరణలు పరిశీలించిన తరువాతే తుది తీర్పు వెలువరించింది. అయినప్పటికీ, ఈ తీర్పును అన్యాయంగా అభివర్ణిస్తూ కంపెనీలు భూమి-ఆకాశం కంపించేలా గగ్గోలు పెడుతున్నాయి.

ప్రస్తుత గ్లోబల్ పరిస్థితుల్లో ఈ స్థాయి జరిమానాలు విధించడానికి కొంత ధైర్యం కావాల్సి ఉంది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అమెరికా తోపాటు ప్రపంచం మొత్తంగా పరిస్థితులు



పూర్తిగా మారిపోయాయి. అమెరికన్ కంపెనీలకు అడ్డు వచ్చేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరిస్తున్నాడు. ఫిబ్రవరిలో ప్యారిస్లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈయూపై బహిరంగ విమర్శలు చేశారు. డీఎంఏ, డిజిటల్ సర్వీసెస్ చట్టం (డీఎస్ఏ) వంటి చట్టాలు భారీ సంస్థల అభివృద్ధికి అడ్డుగా మారుతున్నాయని, యూరప్ ఎక్కువ నియంత్రణలతో అభివృద్ధిని అడ్డుకుంటుందని వాన్స్ ఆరోపించారు. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జీడీపీఆర్) పైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈయూరపియన్ నియంత్రణలు వ్యాపార విస్తరణకు, లాభదాయకతకు అడ్డుగా ఉన్నాయని అమెరికన్ కంపెనీలు గవర్నమెంట్కు ఫిర్యాదులు చేస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఈయూ తాజా నిర్ణయం యొక్క నేపథ్యం స్పష్టంగా కనిపిస్తుంది.

అమెరికా తన భారీ కార్పొరేట్ సంస్థలను ప్రేమించుకోవచ్చు. కానీ ఇతర దేశాలలో ఆ కంపెనీలు ప్రజలను దోచుకుంటున్నా, ప్రజాధనం పీల్చి పిప్పి చేస్తున్నా ఎవరూ ప్రశ్నించకూడదని అనడం భావ్యం కాదు. యాపిల్ యాప్ స్టోర్లో మ్యూజిక్ యాప్స్ తదితర అంశాలకు అధిక ధరలు వసూలు చేస్తున్నట్టు భావించిన వినియోగదారులు ప్రత్యక్షంగా కొనుగోలు చేయగల మార్గాన్ని బహిర్గతం చేయకుండా అభివృద్ధికి దారులను నిరోధిస్తోంది. మరోవైపు, మెటా తన ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ యాప్స్ ఉపయోగించాలంటే వ్యక్తిగత డేటాను ఉపయోగించేందుకు అనుమతి ఇవ్వాలని వినియోగదారులపై ఒత్తిడి తెస్తోంది. అంగీకరించనివారికి యాప్లో కమర్షియల్ ప్రకటనలు చూపించడం, లేదంటే... నెలవారీ చందా డిమాండ్ చేస్తూ తోంది. ఆధునిక సాంకేతిక యుగంలో, భారీ సంస్థలు ప్రజలను తమ మీద ఆధారపడేలా చేసి, డబ్బు చెల్లించాలా లేక చనిపోవాలా అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాయి.

ఇలాంటి సమయంలో డిజిటల్ మార్కెటింగ్ చట్టం గట్టి హెచ్చరికలు ఇచ్చింది. సంస్థలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారి గ్లోబల్ టర్నోవర్లో 10 శాతం జరిమానాగా, పునఃరావృతం అయితే 20 శాతం జరిమానాగా విధించాలని ఈ చట్టం స్పష్టం చేస్తోంది. ట్రంప్ కోపాన్ని ఎదిరించి, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను గౌరవించడం మధ్య సమతుల్యత సాధించేందుకు యూరోపియన్ యూనియన్ ప్రయత్నిస్తోంది. ప్రజలకూ చర్యలు తీసుకుంటున్నట్లు చూపించాలనుకుంటోంది. అయినా, ఈయూ మన కంటే మెరుగ్గానే ఉంది. భారత్లో కార్పొరేట్ అరాచకాలను నియంత్రించాల్సిన పోటీ సంఘం (సీసీఐ) పెద్దగా గట్టి చర్యలు తీసుకోలేకపోతోంది. గూగుల్ మీద కొన్ని చర్యలు తీసుకున్నా, అది సరిపోదు. ప్రభుత్వాలు వినియోగదారుల హక్కులను, స్థానిక పరిశ్రమలను కాపాడే విధంగా కఠినమైన చట్టాలు తీసుకురావాలి. అస్పష్ట వ్యాపార ధోరణులపై గట్టి చర్యలు తీసుకోవాలి. కంపెనీలు భారీ లాభాలను కొల్లగొట్టి ప్రభుత్వాలను కూడా ప్రభావితం చేసే స్థాయికి చేరడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. అందుకే, యూరోపియన్ యూనియన్ చర్యలకు అంతా స్వాగతం పలకాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# పహల్గామ్ ప్రధాన సూత్రధారికి పాకిస్తాన్ కమాండో ట్రైనింగ్..

న్యూఢిల్లీ : పహల్గామ్ దాడిలో కీలక ఉగ్రవాది, ప్రధాన సూత్రధారిగా పాకిస్తాన్కి చెందని హషీం మూసాగా గుర్తించారు. మూసాకు పాకిస్తాన్ ఆర్మీతో సంబంధాలు ఉన్నట్లుగా మన నిఘా ఏజెన్సీలు గుర్తించాయి. 26 మందిని క్రూరంగా చంపిన ఘటనలో కీలకంగా వ్యవహరించిన మూసా పారా-కమాండో శిక్షణ తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఇది జమ్మూ కాశ్మీర్లో అతడి ఉగ్రవాద కార్యకలాపాలకు సమర్థవంతంగా ఉపయోగపడిందని భద్రతా వర్గాలు తెలిపాయి. 20 ఏళ్ల మూసా కథువా, సాంబా సెక్టార్ల ద్వారా భారత భూభాగంలోకి చొరబడినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత నుంచి ఇతను రాజౌరి-పూంచ్లోని డేరా కి గలి ప్రాంతంలో యాక్టివ్గా మారాడు. ఇతడి లష్కరే తోయిబా మాడ్యుల్ గత ఏడాది నుంచి భద్రతా బలగాలపై దాడులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. మూసా గతంలో పాకిస్తాన్ సైన్యంలో పనిచేసినట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. పాకిస్తానీ పారా కమాండోలు, ముఖ్యంగా షల్ సర్వీసెస్ గ్రూప్ ద్వారా శిక్షణ పొందిన వారు. వీరు అసాధారణ యుద్ధం, మనుగడ వ్యూహాలు, పర్వత ప్రాంతాల్లో పోరాటంలో ప్రత్యేక నైపుణ్యాలను కలిగి ఉంటారు. వీరి ట్రైనింగ్లో అధిక ఓర్పుతో నిర్వహించే ఆపరేషన్లు, క్లోజ్ క్వార్టర్స్ యుద్ధం, క్లిష్ట భూభాగాల గుండా ప్రయాణాలు, తప్పించుకోవం వంటివి ఉంటాయి. ఇవన్నీ మూసా కార్యకలాపాల్లో ప్రతిబింబిస్తున్నాయి.మూసా గత కొంత కాలంగా పోలీసులు, సైనిక గస్తీ నుంచి తప్పించుకున్నాడు. కఠినమైన పర్వతాలు, అడవుల గుండా ప్రయాణిస్తున్నాడు. ముఖ్యంగా, ఆహారం కోసం గ్రామాలకు రావడం మానేశారు, గతంలో ఉగ్రవాదులు స్థానికులపై ఆధారపడటంతో త్వరగా భద్రతా బలగాలకు చిక్కేవారు. పహల్గామ్ సమయంలో ఎం 4 కార్బైన్లతో సహా అధునాతన ఆయుధాలను ఉపయోగించడం కఠినమైన సైనిక శిక్షణను సూచిస్తున్నాయి.

# సమయం పరిమితం లక్ష్యాలు విసాలం

- పాతికేళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా భారతావని
- పరిశోధనలు మరింత వేగవంతం కావాలి
- మన విద్యావ్యవస్థలో సమూల మార్పులూ రావాలి
- యువతను అన్నింటా సిద్ధమయ్యేలా తీర్చిదిద్దాలి
- యువక్ కాన్క్లేవ్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ







న్యూఢిల్లీ : భారతదేశాన్ని అభివృఎద్ధి చెందిన దేశంగా మార్చడానికి 25 సంవత్సరాల ప్రణాళిక రూపురేఖలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువక్ కాన్క్లేవ్లో ప్రదర్శించారు. పరిశోధన మరియు ఆవిష్కరణలను వేగవంతం చేయడం, విద్యా వ్యవస్థను మెరుగుపరచడం మరియు యువతను సిద్ధం చేయడంపై ఆయన నొక్కి చెప్పారు. ఈ సమయంలో, మనకు పరిమిత సమయం ఉందని మరియు లక్ష్యాలు పెద్దవని కూడా ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితి కోసం నేను ఇది చెప్పడం లేదు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, మనకు పరిమిత సమయం ఉందని, లక్ష్యాలు పెద్దవని అన్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితి గురించి తాను మాట్లాడటం లేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృఎద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం కోసం రాబోయే 25 సంవత్సరాల కాలపరిమితిని నిర్దేశించుకున్నామని అన్నారు. మాకు పరిమిత సమయం ఉంది మరియు మా లక్ష్యాలు పెద్దవి. నేను ఇది ప్రస్తుతానికి చెప్పడం లేదు. అందువల్ల, ఆలోచన నుండి నమూనా వరకు మన ప్రయాణాన్ని కనీస సమయంలో పూర్తి చేయడం ముఖ్యం. మనం ప్రయోగశాల నుండి మార్కెట్కు దూరాన్ని తగ్గించినప్పుడు, పరిశోధన ఫలితాలు ప్రజలకు వేగంగా చేరడం ప్రారంభిస్తాయి. ఇది పరిశోధనలకు కూడా ప్రేరణనిస్తుంది. ప్రభుత్వం, విద్యాసంస్థలు, సైన్స్ మరియు పరిశోధనల నుండి నేడు పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. దీనిని జత అంటారు. ఇందులో అభివృఎద్ధి చెందిన భారతదేశం యొక్క వాటాదారులు కలిసి పాల్గొంటారు.

ఏ దేశ భవిష్యత్తు అయినా ఆ దేశ యువ తరం మీద ఆధారపడి ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. యువత సిద్ధంగా ఉండటం ముఖ్యం. దీనికి, విద్యా విధానం సరిగ్గా ఉండటం ముఖ్యం. దీనికోసం కొత్త విద్యా విధానాన్ని రూపొందించారు. దీనికోసం ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు కొత్త పుస్తకం తయారు చేశారు.

నేడు భారతదేశం వివిధ రంగాలలో పరిశోధన యొక్క కోణాలను ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు. భారతదేశంలోని 422 మీటర్ల పొడవైన హైపర్లూను ఐఐటీ మద్రాస్ నిర్మించింది. అన్నారు. 'విక్షిత్ భారత్' (అభివృఎద్ధి చెందిన భారతదేశం) యొక్క భవిష్యత్తు సాంకేతికతకు సంబంధించిన అన్ని వాటాదారులు సమావేశమై కలిసి నిమగ్నమై ఉన్న యుగం. ఈ కార్యక్రమం భారత్ యొక్క ఆవిష్కరణ సామర్థ్యాన్ని మరియు డీప్-టెక్లో దాని పాత్రను పెంచడానికి మేము చేస్తున్న ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుందని నేను నమ్ముతున్నాను. ఐఐటికాన్పూర్ మరియు ఐఐటి బాంబేలలో ఏఐ, ఇంటెలిజెంట్ సిస్టమ్స్ మరియు బయోసైన్సెస్, బయోటెక్నాలజీ, హెల్త్ మెడిసిన్లలో సూపర్ హబ్ల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ రోజు వాధ్వానీ ఇన్నోవేషన్ నెట్వర్క్ ప్రారంభాన్ని కూడా సూచిస్తుంది. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్తో కలిసి పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి కూడా ప్రతిజ్ఞ చేయబడింది. ఈ చొరవకు వాధ్వానీ ఫౌండేషన్, మా ఐఐటిలు మరియు అన్ని ఇతర వాటాదారులకు నా హృఎదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా, నా స్నేహితుడు రోమేష్ వాధ్వానీ జీని నేను అభినందిస్తున్నాను. మీ అంకితభావం మరియు చురుకైన ప్రయత్నాల కారణంగా ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలు కలిసి దేశ విద్యా వ్యవస్థలో అనేక సానుకూల మార్పులను తీసుకువచ్చాయి. ఇతరుల సేవ మరియు సంక్షేమం కోసం జీవించేవాడు నిజంగా జీవిస్తాడు. అందుకే మనం సైన్స్ మరియు టెక్నాలజీని సేవా మాధ్యమంగా కూడా పరిగణిస్తాము. మన దేశంలో వాధ్వానీ ఫౌండేషన్ వంటి సంస్థలను చూసినప్పుడు, రోమేష్ జీ మరియు అతని బృఎందం కృఎషిని చూసినప్పుడు, భారతదేశంలో మనం సైన్స్ మరియు టెక్నాలజీని సరైన దిశలో ముందుకు తీసుకెళ్తున్నామని నాకు ఆనందం మరియు గర్వం కలుగుతుంది. రోమేష్ జీ తన జీవితాన్ని అపారమైన పోరాటం ద్వారా రూపొందించుకుని సేవకు అంకితం చేశారని మనందరికీ తెలుసు. ఆయన పుట్టిన కొద్ది రోజులకే, ఆయన విభజన యొక్క భయానక పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది, తన జన్మస్థలాన్ని విడిచిపెట్టవలసి వచ్చింది, బాల్యంలోనే పోలియో బారిన పడ్డాడు మరియు ఆ క్లిష్ట పరిస్థితుల నుండి, ఆయన ఒక విస్తారమైన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఇది ఒక అసాధారణమైన మరియు స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణం. మరియు అటువంటి విజయాన్ని భారత విద్య మరియు పరిశోధన రంగానికి, భారత యువతకు మరియు భారత ఉజ్వల భవిష్యత్తుకు అంకితం చేయడం - ఇది నిజంగా ఒక ప్రేరణాత్మక ఉదాహరణ. వాధ్వానీ ఫౌండేషన్ పాఠశాల విద్య, అంగన్వాడీ సేవలలో సాంకేతికత మరియు వ్యవసాయ-సాంకేతిక రంగంలో కూడా గణనీయమైన కృఎషి చేస్తోంది. వాధ్వానీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్థాపన సందర్భంగా నేను గతంలో మీ అందరితో చేరాను. రాబోయే కాలంలో, వాధ్వానీ ఫౌండేషన్ ఇలాంటి అనేక మైలురాళ్లను సాధిస్తుందని నాకు నమ్మకం ఉంది. మీ సంస్థ మరియు మీ చొరవలకు నా శుభాకాంక్షలు.

ఏ దేశ భవిష్యత్తు అయినా దాని యువతపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, మన యువతను వారి భవిష్యత్తు కోసం మరియు భారత్ కోసం ప్రకాశవంతమైన భవిష్యత్తును నిర్మించడానికి సిద్ధం చేయడం చాలా అవసరం. దేశ విద్యా వ్యవస్థ ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందుకే 21వ శతాబ్దపు అవసరాలను తీర్చడానికి దేశ విద్యా వ్యవస్థను ఆధునీకరిస్తున్నాము. దేశంలో కొత్త జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు, దీనిని విద్యలో ప్రపంచ ప్రమాణాలపై దృఎష్టి సారించి అభివృఎద్ధి చేశారు. కొత్త విద్యా విధానం ప్రారంభించినప్పటి నుండి, భారతీయ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులను మనం చూస్తున్నాము. జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం, అభ్యాస-బోధనా సామగ్రి మరియు 1 నుండి 7 తరగతులకు కొత్త పాఠ్యపుస్తకాలు ఇప్పటికే తయారు చేయబడ్డాయి. పిఎం ఈ -విద్య మరియు దీక్షా ప్లాట్ఫారమ్ కింద, 'ఒక దేశం, ఒక డిజిటల్ విద్య మౌలిక సదుపాయాలు' స్థాఎప్టించబడ్డాయి. ఈ మౌలిక సదుపాయాలు ఏఐ-ఆధారితమైనవి మరియు స్కేలబుల్. ఇది 30 కి పైగా భారతీయ భాషలు మరియు 7 విదేశీ భాషలలో పాఠ్యపుస్తకాలను సిద్ధం చేయడానికి ఉపయోగించబడుతోంది. నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ ద్వారా, విద్యార్థులు ఒకేసారి బహుళ విషయాలను అధ్యయనం చేయడం సులభం అయింది. దీని అర్థం భారతదేశంలోని విద్యార్థులు ఇప్పుడు ఆధునిక విద్యను పొందుతున్నారు మరియు వారికి కొత్త కెరీర్ మార్గాలు తెరుచుకుంటున్నాయి. భారతదేశం యొక్క అభివృఎద్ధి లక్ష్యాల వైపు వేగాన్ని కొనసాగించడానికి, దేశ పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం అవసరం. గత దశాబ్దంలో, ఈ దిశలో గణనీయమైన పురోగతి సాధించబడింది మరియు అవసరమైన వనరులు పెంచబడ్డాయి. 201314లో, పరిశోధన మరియు అభివృఎద్ధిపై స్థూల వ్యయం కేవలం 60,000 కోట్ల రూపాయలు మాత్రమే. మేము దానిని రెట్టింపు కంటే ఎక్కువ చేసి 1.25 లక్షల కోట్ల రూపాయలకు పెంచాము. దేశవ్యాప్తంగా అనేక అత్యాధునిక పరిశోధనా పార్కులు స్థాపించబడ్డాయి. సుమారు 6,000 ఉన్నత విద్యా సంస్థలలో పరిశోధన మరియు అభివృఎద్ధి కణాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రయత్నాల కారణంగా, దేశంలో ఆవిష్కరణ సంస్కృఎతి వేగంగా పెరుగుతోంది. 2014లో, భారతదేశంలో సుమారు 40,000 పేటెంట్లు దాఖలు చేయబడ్డాయి. ఆ సంఖ్య ఇప్పుడు 80,000 కు పెరిగింది.అని వివరించారు ప్రధాని. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ , డాక్టర్ జితేంద్ర సింగ్ , జయంత్ చౌదరి , డాక్టర్ సుకాంత మజుందార్ , రోమేష్ వాధ్వానీ మరియు డాక్టర్ అజయ్ కేలా , టెక్నాలజీ ద్వారా అనుసంధానించబడిన వారు, సైన్స్, టెక్నాలజీ మరియు విద్యా ప్రపంచం నుండి వచ్చిన సహోద్యోగులు, ఇతర విశిష్ట అతిథులు, స్త్రీలు పాల్గొన్నారు.

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

- పహల్గాం దాడి అనంతరం నెలకొన్న పరిస్థితులపై ప్రత్యేక సమావేశం
- పాల్గొన్న సీడీఎస్, రక్షణమంత్రి ఎన్ఎస్ఏలు : ప్రధాని నరేంద్రమోడీ



న్యూఢిల్లీ : భారత సాయుధ దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. పహల్గాం దాడి అనంతరం సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ దిల్లీలోనూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ నివాసంలో మంగళవారం కీలక సమావేశం నిర్వహించారు. దాదావు గంటన్నరపాటు సాగిన ఈ భేటీలో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్, త్రివిధ దళాల అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దేశంలో అంతర్గత భద్రతతోపాటు సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడం జాతీయ సంకల్పమని ఈ సందర్భంగా ప్రధాని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో దృఎఢనిశ్చయంతో ఉన్నామన్నారు. పహల్గాం దాడికి దీటైన బదులిస్తామని ప్రధాని తెలిపారు.

# పాకిస్తాన్కు మిత్ర దేశం టర్కీ బిగ్ షాక్

## తాము ఎలాంటి ఆయుధాలు పంపలేదని ప్రకటన..



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కమ్ముకుంది. రెండు దేశాలు కూడా యుద్ధానికి సిద్ధమయ్యేందుకు అవసరమైన మిలిటరీ ఎక్సర్సైజులు చేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఈ ఉగ్రవాద దాడిపై పలు దేశాలు స్పందించాయి. అమెరికా, రష్యా, ఇజ్రాయిల్, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలు భారతదేశానికి మద్దతు పలికాయి. ఉగ్రవాదాన్ని అణిచివేయాలని, ఈ విషయంలో భారత్కి తాము మద్దతు తెలుపుతామని చెప్పాయి.ఇదిలా ఉంటే, పాకిస్తాన్ కూడా తన మిత్రులను కలుసుకుంటోంది. ప్రస్తుతం పాకిస్తాన్కి టర్కీ, చైనా, మలేషియా, అజర్ బైజార్ మంచి మిత్రులుగా ఉన్నాయి. తాజాగా, వస్తున్న సమాచారం ప్రకారం, టర్కీ పాకిస్తాన్కి ఈ వివాదంలో సాయం చేయలేమని ప్రకటించినట్లు సమాచారం. పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో టర్కీ, పాకిస్తాన్కి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని పంపినట్లు వార్తలు వచ్చాయి. సైనిక పరికరాలను ఇచ్చేందుకు టర్కీష్ ఆరు సి-130ఈ హెర్క్యులస్ కరాచీలో దిగిందని నివేదికలు తెలిపాయి. దాదాపుగా ఆరు సి-130ఈ విమానాలు పాకిస్తాన్లో దిగాయని పలు మీడియా సంస్థలు పెర్కొన్నాయి.

# పాక్ సైబర్ మూకలు ఫెయిల్

- భారత ఆర్మీ డిజిటల్ వేదికలపై దాడికి విఫలయత్నం
- అప్రమత్తమై నిలువరించిన భారత్ సేనలు



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ మరింతగా బరి తెగించింది. ఓ వైపు సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంట నిరంతరాయంగా కాల్పులకు తెగబడుతున్న పాక్, మరోవైపు భారత్ సైన్యానికి చెందిన డిజిటల్ వేదికలపై సైబర్ దాడులు చేయిస్తోంది. భారత సైన్యానికి చెందిన జాతీయ స్థాయి పోర్టల్స్ను హ్యాక్ చేయడం అసాధ్యమని గుర్తించిన పాక్ సైబర్ మూకలు సైన్యం సంక్షేమ సంస్థలు, విద్యాసంస్థలకు చెందిన వెబ్సైట్లపైకి తెగబడుతున్నారు. 'ఇంటర్నెట్ ఆఫ్ ఖిలాఫా' ( ఐఓకె హ్యాకర్) అనే పేరు కలిగిన హ్యాకింగ్ గ్రూపు ఈ సైబర్ దాడులను చేస్తోందని భారత ఆర్మీ వర్గాలు గుర్తించాయి. ఆర్మీ పబ్లిక్ స్కూల్ శ్రీనగర్, ఆర్మీ పబ్లిక్ స్కూల్ రాణీఖేత్, ఆర్మీ వెల్ఫేర్ హౌసింగ్ ఆర్గనైజేషన్ , భారత వైమానిక దళం ప్లేస్మెంట్ ఆర్గనైజేషన్ పోర్టల్లను ఐఓకె హ్యాకర్ గ్రూప్ హ్యాక్ చేసింది. అయితే భారతదేశపు లేయర్డ్ సైబర్ సెక్యూరిటీ ఆర్కిటెక్చర్ వెంటనే ఈ హ్యాకింగ్ వ్యవహారాలను గుర్తించింది. హ్యాకర్లు పాకిస్థాన్ కేంద్రంగానే ఈ ఆగడాలకు పాల్పడుతున్నట్లు తెలుసుకుంది.

సమాచారాన్ని మాయం చేసేందుకు ఈ నాలుగు వెబ్సైట్ల హ్యాకింగ్ ఘటనలను అడ్డుకొని వాటికి సంబంధించిన సమాచారాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. ఆ నాలుగు వెబ్సైట్లలోని పేజీలలో ఉన్న సమాచారాన్ని మాయం చేసేందుకు, వాటి సేవలకు అంతరాయం కలిగించడానికి, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడానికి పాక్ సైబర్ మూకలు విఫలయత్నం చేశారు.

ఈ హ్యాకింగ్ యత్నాల వల్ల భారత ఆర్మీకి చెందిన ఆయా వెబ్సైట్ల సమాచారమేదీ తస్కరణకు గురికాలేదు. సదరు వెబ్సైట్ల పరిధిలోని నెట్వర్క్ కూడా ప్రతికూలంగా ప్రభావితం కాలేదని సమాచారం. సైనికులు, వారి -కుటుంబాల సంక్షేమంతో ముడిపడిన వెబ్సైట్లకు మెరుగైన సైబర్ రక్షణ కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని భారత ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.

ఐదు రోజులుగా కాల్పుల పర్వం

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులో పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి సరిహద్దు నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వద్ద ఉద్రిక్త పరిస్థితులే కొనసాగుతున్నాయి. ఇరుదేశాల సైన్యాలు పరస్పరం కాల్పులకు దిగుతున్నాయి. వరుసగా ఐదు రోజులుగా ఈ విధంగా కాల్పులు కొనసాగుతుండటంపై పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఇంకొన్ని వారాల్లో సరిహద్దుల్లో పరిస్థితులు తీవ్రరూపు దాల్చే ముప్పు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఈ నేపథ్యంలో కశ్మీర్లోని మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను భారత ప్రభుత్వం మూసివేసింది. పహల్గాం దాడి తర్వాత కశ్మీర్లో ఉగ్రవాద స్లీపర్సెల్స్ యాక్టివేట్ అయ్యాయని, మరిన్ని ఉగ్ర దాడులు జరగొచ్చని భారత నిఘా వర్గాల నుంచి సమాచారం అందడం వల్ల ఈమేరకు చర్యలు తీసుకున్నారు. జమ్మూకశ్మీర్లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను భారత సైన్యం పేల్చేస్తోంది. దీనికి ప్రతీకారంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళిక రచిస్తున్నారని సమాచారం అందిందని నిఘా వర్గాలు వెల్లడించాయి.

# ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం

## మహారాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం

ముంబై : మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన రాష్ట్ర పౌరులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఆరుగురు మృఎతుల కుటుంబాలకు రూ. 50 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ మంగళవారం వెల్లడించారు. దీంతో పాటు వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వనున్నట్లు వివరించారు. మంగళవారం మహారాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

వీటికి కూడా కేబినెట్ ఆమోదం

హడాస్పూర్ నుంచి యావత్ మధ్య రాష్ట్ర రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. షిప్ యార్డ్, షిప్ రీసైక్లింగ్ అభివృఎద్ధి పనులకు ఓకే చెప్పింది. మహారాష్ట్ర ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ 2025ని ఆమోదించింది. యాప్ ఆధారంగా నడిచే వాహనాలకు అగ్రిగేటర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ముల్షీ జిల్లాలోని తెగ్మర్ ప్రాజెక్ట్ రివైజ్డ్ అంచనాలను రూ.488.53 కోట్లకు పెంచేందుకు అంగీకరించింది. పీఎం యశస్వీ పథకం కింద ఇచ్చే ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ స్కాలర్షిప్ల సవరించిన మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఓకే చెప్పింది. ఓబీసీలకు ఇచ్చే రుణాల పరిధిని రూ. 10లక్షల నుంచి 15 లక్షలకు పెంచేందుకు అంగీకరించింది. గిరిజనుల అభివృఎద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది. రైతుల కోసం సమగ్ర పంటల బీమా పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

మృఎతుల్లో మహారాష్ట్ర వారే ఎక్కువ

జమ్ము కశ్మీర్ పహల్గాంలో మినీ స్విట్జర్లాండ్గా పిలిచే బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యటకులు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ముష్కరులు అతి సమీపం నుంచి పర్యటకులపైన కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఐఏఎఫ్ కార్పోరల్, నేవీ, ఎక్సైజ్ అధికారి కూడా మరణించారు. అయితే మృఎతుల్లో ఎక్కువ మంది (ఆరుగురు) మహారాష్ట్రకు చెందిన పర్యాటకులు ఉన్నారు. ముంబయికి చెందిన దిలీప్ దేసాలే, హేమంత్ జోషి సుహాస్, థానేకు చెందిన అతుల్ శ్రీకాంత్ మోని, సంజయ్ లక్ష్మణ్ లేలే, పుణెకు చెందిన సంతోష్ జగ్దాలే, కస్టోబే గనోవోటే మరణించారు.

# తెలంగాణ ఉద్యమంలో జేఏసీ పెద్దన్న పాత్ర

- గల్లి నుండి ఢిల్లీ వరకు రగిలిన ఉద్యమంతోనే తెలంగాణ
- అందరూ కలిసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చింది
- మాజీ సీఎం కేసీఆర్ తాను ఒక్కడినే కొట్లాడి తెలంగాణ తెచ్చాననడం తప్పు
- బీసీ నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్లు కరివేపాకులా?
- జేఏసీ చేపట్టిన మిలియన్ మార్చ్, సాగరహారం, వంటా వార్పు లాంటి కార్యక్రమాలు తామే చేపట్టినట్లు చెప్పడం సిగ్గు చేటు
- కేసీఆర్ తీరుపై అమరవీరుల స్థూపం వద్ద జేఏసీ నేతల నిరసన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ సభలో జేఏసీ చేపట్టిన కార్యక్రమాలను తానే చేపట్టి తెలంగాణ తానే తీసుకొచ్చాను అన్నది దాన్ని విధానాన్ని జేఏసీలో పనిచేసిన ఉద్యమకారులు తప్పుపట్టారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి బారాస అధ్యక్షులు కేసీఆర్ తమపార్టీ రజతోత్సవ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని ఏ మాత్రం ప్రస్తావించకుండా ఉండడాన్ని నిరసిస్తూ ఉద్యమకారులు సికింద్రాబాద్ క్లాక్ టవర్, అమరవీరుల స్థూపం దగ్గర, కేసీఆర్ వ్యతిరేక నినాదాలు ఇస్తూ నిరసన వ్యక్తపరిచారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ సమన్వయ కమిటీ సభ్యులు, పూర్వ రాజకీయ జేఏసీ కోఆర్డినేటర్ ఉద్యమ నాయకుడు రామగిరి ప్రకాష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఒక వాస్తవం. ఈ వాస్తవ రూపంలోని రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ఎంతో మంది ఉద్యమకారులు తమ ప్రాణాలను పణంగా పెడితే కొన్ని వేల మంది ఉద్యమకారులు ప్రాణాలు పోతున్న లెక్కచేయకుండా అహర్నిశలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృఎషిచేస్తే చివరికి తెలంగాణ సాధించుకున్నామన్నారు, ఇది ఏ ఒక్కరి కృఎషి వల్లనో, ఏ ఒక్కరి లాభీయింగ్ వల్లనో ఏర్పడింది కాదని, ఇది తెలంగాణ సబండ వర్ణాల బావ సారూప్యతతో వేలాది మంది ఉద్యమకారులు, రోడ్లపై కొచ్చి అహర్నిశలు శ్రమ పడితే , తెలంగాణ ప్రజల కష్టాలను చూసి చలించి, పార్లమెంట్ లోని సీమాంధ్ర పెట్టుబడి తొత్తుల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, పార్లమెంటు తలుపులు మూయించి మరీ సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చింది, దశాబ్దాల తెలంగాణ ప్రజల సుదీర్ఘ ఆకాంక్షలను నెరవేర్చింది, ఇది వాస్తవం, ఇది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం యొక్క వాస్తవ చిత్రీకరణ, దీన్ని ఎంతమంది మసిపూసి మారేడు కాడ చేద్దామన్న చరిత్రను వక్రీకరిద్దామన్న అది సాధ్యపడదు అని అన్నారు, కెసిఆర్ తమ బారాస సమావేశంలో మాట్లాడుతూ తానొక్కడే తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టారని, ముందు వెనకాల ఏమీ లేనట్లుగా ఆయన తర్వాతే అన్ని జరిగినట్టుగా మాట్లాడుతున్నారని, తాను చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను సాధించాననడం, పూర్తి అబద్ధమని, తాను దీక్ష విరమించి జ్యూస్ తాగితే, ఉస్మానియా విద్యార్థులు జ్యూస్ కాదురా మా రక్తం తాగు అంటూ నినాదాలు చేస్తూ కేసీఆర్ శివయాత్ర మొదలు పెడితే, తప్పదన్నట్టుగా దొంగ దీక్ష మొదలుపెట్టిన సంగతి మర్చిపోరాదు అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధనలో సహాయ నిరాకరణ ఉద్యమం, మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, సాగర హారం, మొదలైనవన్నీ ప్రధానమైన ఉద్యమ ఘట్టాలని, ఇవన్నీ కూడా ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలోని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క కార్యరూపకాలని, తెలంగాణ ఉద్యమంలోని మైలురాళ్లు అని, తెలియజేస్తూ ఈ ఉద్యమ ఘట్టాలలో అనివార్యంగా తప్పని పరిస్థితుల్లో తే రా స పార్టీ శ్రేణులను పాల్గొనేలా చేసినా, కేసీఆర్ మాత్రం ఏ ఒక్క ఉద్యమ ఘట్టానికి మద్దతు ఇవ్వకుండా ఆ కార్యక్రమాలు జరగకుండా చూడడానికి ప్రయత్నించాడని, అయినప్పటికీ చైతన్యవంతమైన తెలంగాణ ఉద్యమ సమాజం కేసీఆర్ మాటలు భేఖాతరు చేసి, మిలియన్ మార్చ్ సకలజనుల సమ్మె తదితర ఉద్యమ ఘట్టాలను అనూహ్య పద్ధతిలో విజయవంతం చేశారని, మిలియన్ మార్చ్ అయితే తెలంగాణ ఉద్యమాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చిందని తెలంగాణ ప్రజలలోని ఆగ్రహ ఆవేశాలకు ప్రతీకగా నిలిచిందని రామగిరి ప్రకాష్ తెలిపారు,టీజేఏసీ కార్యక్రమాలైన మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె సాగర హారం లాంటి ఉద్యమ ఘట్టాలను కెసిఆర్ తమ పార్టీ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నాడని దీన్ని తాము నిరసిస్తున్నామని తెలిపారు. తెలంగాణ జానపద పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ, బాధ్యులు మురళీధర్ దేశ్ పాండే మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం గురించి, అమరవీరుల కుటుంబాలకు ఇంకా అందని ఆర్థిక సహాయం గురించి కెసిఆర్ తమ మీటింగ్ లో ఒక్క మాటైనా మాట్లాడాల్సిన అవసరం ఉండిందన్నారు, కానీ తాను ఒక్క మాట కూడా మాట్లాడకుండా మళ్లీ తెలంగాణకు అన్నీ తానేనంటూ తన అహంభావాన్ని వ్యక్తపరిచాడన్నారు. కాంగ్రెస్ పాలనపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అందాల పోటీలు పెట్టి 55 కోట్ల రూపాయ లు అప్పుల తెలంగాణలో వృఎధాచేయ డాన్ని మానుకొని అణగారిన అమరు ల కుటుంబాలకు బాకీ ఉన్న డబ్బు లు చెల్లించాలని టిపిజే, జేఏసీ పక్షాన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కార్యదర్శి నర్సింగ్ మాట్లాడుతూ తెలంగాణ కెసిఆర్ ఒక్కడి వల్ల సాధ్యపడింది కాదని, తెలంగాణలోని సబండవర్ణాలు ఉద్యమిస్తే ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేస్తే, తెలంగాణ వచ్చింది అన్నారు, మిలియన్ మార్చ్ సకలజనుల సమ్మె సాగరహారం, రైలు రోకో రోడ్లపై వంటావార్పు కార్యక్రమాలలో తమ అందరమూ పాల్గొన్నామని, మా పైన ఎన్నో కేసులు మోపబడ్డాయని తెలియజేస్తూ, తెలంగాణ ఉద్యమకారుల గురించి ఒక్క మాటైనా మాట్లాడని కేసిఆర్, తాను అధికారంలో ఉన్నప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కూడా అహంకారాన్ని వీడలేదని అన్నారు.కంటోన్మెంట్ జేఏసీ చైర్మన్ నాగేష్ పటేల్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసినట్లుగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తమ ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలాల జారీయే ప్రక్రియను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు,రైల్వే జేఏసీ చైర్మన్ ముత్తయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ రంగ జేఏసీగా తామందరము తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని, రాష్ట్రం విడిపోయిన విభజన హామీలు ఇంకా నెరవేర్చబడలేదని, కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన తమ వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని తద్వారా రాహుల్ గాంధీ తమ మాటనిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు, సోషల్ వర్కర్ బొట్టు ప్రభాకర్, ఆర్టీసీ జేఏసీ నాయకులు ఏల్ల మధుకర్, టిజేఏసీ నాయకులు భరత్ రెడ్డి, ఉద్యమ జర్నలిస్టు మోతే రమేష్ వర్మ, జయ వీర్ , ఉద్యమ కళాకారుడు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి

## బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృఎద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృఎద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.. ఆ వృఎద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్ధల వల్ల వేరు గా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువు కోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## మిస్ వరల్డ్ పోటీలపై సీఎం సమీక్ష.. ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మరికొద్ది రోజుల్లో హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పోటీల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న పార్టిసిపెంట్సు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు తెలంగాణలోని చారిత్రక కట్టడాలు,పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు.

అలాగే నగరంలో పెండింగ్లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమవుతున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నూతన సీఎస్ రామకృష్ణారావు

● తాత చంద్రమౌళీశ్వర రావు స్వాతంత్ర్య సమరయోధుడు ● తండ్రి రైల్వే ఉద్యోగి హైదరాబాద్‌లో స్థిరపడిన కుటుంబం ● తెలంగాణ సీఎస్‌గా కొడిగెనహళ్లి పూర్వ విద్యార్థి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గుత్తి కోట వీధిలో ఒకప్పుడు ఓనమాలు దిద్దిన కె. రామకృాఎష్ణారావు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమితులయ్యారు. వీరిది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం. గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వీరి కుటుంబం ఉండేది. రామకృాఎష్ణారావు తాత(తండ్రికి తండ్రి) కూట్లిగి చంద్రమౌళీశ్వర రావు స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తల్లిదండ్రులు గురునాథరావు, భాగ్యలక్ష్మి దంపతులు. గురునాథరావు రైల్వే ఉద్యోగి కావడంతో బదిలీలపై వేర్వేరు ప్రాంతాలకు వెళ్లారు. చివరకు హైదరాబాదులో స్థిరపడ్డారు.రామకృాఎష్ణారావు గుత్తి కోట వీధిలోని పట్టు కేశవపిళ్లై ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదివారు. శ్రీసత్యసాయి జిల్లా (ఉమ్మడి అనంతపురం జిల్లా) పరిగి మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివారు. నాగార్జున సాగర్లో ఇంటర్, కాన్పూర్ ఐఐటీలో బీటెక్, ఢిల్లీ ఐఐటీలో ఎంటెక్, డ్యూక్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేశారు. 1991లో ఐఏఎస్ సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని నల్గొండ, మహబూబ్నగర్, నిజామాబాద్ జిల్లాల సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్గా, గుంటూరు, అదిలాబాద్ జిల్లాల కలెక్టర్గా, విద్యాశాఖ కమిషనర్గా, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు..గుత్తి కోట వీధిలో రామకృాఎష్ణారావు కుటుంబానికి సొంత ఇల్లు ఉండేది. ఇదే మండలంలోని కొత్తపేట గ్రామ పరిధిలో భూములు ఉండేవి. ఇంటిని అమ్మేశారు. భూములను కూడా విక్రయించారని తెలిసింది.

ప్రస్తుతం ఇక్కడ వారికి బంధువులు ఎవరూ లేరు. ప్రాథమిక పాఠశాలలో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు నాగరాజు, సిఖందర్ తదితరులు ఉన్నారు. 2014లో కుటుంబ సమేతంగా రామకృాఎష్ణారావు గుత్తికి వచ్చారు. చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనందంగా గడిపారు. స్నేహితులను కలి శారు. ఆ తరువాత గుత్తికి మరోమారు రాలేదని ఆయన స్నేహితులు తెలిపారు. నా చిన్ననాటి స్నేహితుడు తెలంగాణ సీఎస్ కావడం గర్వంగా ఉంది.

మేము ఐదో తరగతి వరకూ కలిసి చదువుకున్నాం. చిన్నప్పుడే విడిపోయినా స్నేహాన్ని కొనసాగిస్తున్నాం. నా చిన్ననాటి స్నేహితుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎస్ కావడం ఆనందంగా ఉంది. ఆయన కుటుంబసమేతంగా గుత్తికి వచ్చినప్పుడు మా ఇంటికి వచ్చారు. మేము చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనందంగా గడిపాము. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నట్లు తెలిపారు.

## నేడే 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదల




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పదో తరగతి పరీక్ష ఫలితాల విడుదల తేదీని ప్రభుత్వం ప్రకటించింది. వీటిని సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. తెలంగాణలో 10వ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. రేపు అంటే బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం 1.00 గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. రవీంద్రభారతీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షలు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం.. మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై ఇప్పటికే అధికారులకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చింది. దీంతో ఈ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు. కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారని విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కుతోపాటు మొత్తం మార్కులు,గ్రేడ్ను పొందుపరచనున్నారు.

## కేసీఆర్ గర్జనకు కాంగ్రెస్ కకావికలం అయ్యింది

● వరంగల్ సభ సక్సెస్ తట్టుకోలేక ● గత ప్రభుత్వంపై కాంగ్రెస్ మంత్రులు విషం కక్కుతున్నారు ● మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిఆర్ఎస్ మీద విమర్శలు చేయడానికి ఇవాళ ఎన్డీఎస్ఏ రిపోర్టు భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా కనపడుతున్నది.అప్పుడు రాంగ్ అయ్యింది, ఇప్పుడు రైట్ ఎట్ల అయ్యిందనీ మాజీమంత్రి ఎమ్మెల్యే టి. హరీష్ రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్డీఎస్ఏ రిపోర్టును అడ్డం పెట్టుకొని, అదే పాత చింతకాయ పచ్చడి లాగా రాజకీయం ప్రసంగాన్ని కొనసాగించిండు.అదే పాత రాజకీయ ప్రసంగాన్ని కొనసాగించారనీ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదు. అవినీతి జరిగినట్లు ఎన్డీఎస్ఏ పేర్కొనకున్నా, పేర్కొన్నట్లు చెప్పడానికి ఉత్తం కుమార్ రెడ్డి గారు ప్రయాస, ఆపసోపాలు చూస్తే జాలి కలిగింది. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రాథమిక, పార్లమెంట్ అప్పుడు ఇంటీరియం రిపోర్టు, రజతోత్సవం వేళ తుది రిపోర్టు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం అయ్యింది. ఊరు వాడా తేడా లేకుండా, పల్లె పట్టణం తేడా లేకుండా అంతా కేసీఆర్ ప్రసంగం పైనే ఇంకా చర్చరజతోత్సవ సభను డైవర్ట్ చేసేందుకు భారత్ సమ్మిట్ అన్నరు, రైతు మహోత్సవాలు చేసారు, ఫలితం లేకపోయిందన్నారు. కేసీఆర్ గర్జనకు కాంగ్రెస్ కకావికలం అయ్యింది. ఇప్పుడు ఎన్డీఎస్ఏ రిపోర్టుతో వచ్చారు. లేనిపోని అబద్దాలు చెప్పారు. పోలవరం కడుతున్న ఎన్డీఎస్ఏ నే, దయాఫ్రం వాల్, గైడ్ వాల్ కుప్ప కూలింది. ఇప్పటి వరకు ఎన్డీఎస్ఏ ఎందుకు విజిట్ చేయలేదు. అన్ని ప్రాజెక్టులకు రూల్ ఒకే విధంగా ఉండాలి.నాలుగైదు ఏండ్లు అయినా పోలవరంకు ఎన్డీఎస్ఏ ఎందుకు పోదు. ఉత్తం ఎన్డీఎస్ఏ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థ లెక్క చెబుతున్నరుఎన్డీఎస్ఏను ఈడీ, సీబీఐ లెక్క వాడుతున్నరు. కాంగ్రెస్, బిజెపీ కుమ్మక్కై చేస్తున్న పని ఇది. ఎస్ఎల్బీసీ కంటే పెద్ద డిజాస్టర్ ఏముంది ఉత్తం తమ్మిడిహెట్టికి ఎందుకు అనుమతులు తేలేదు అన్నరు. మహారాష్ట్ర, ఏపీ, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి, ఎందుకు తమ్మిడిహెట్టికి అంతర్ రాష్ట్ర ఒప్పందం చేయలేదు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా?మీరు పెట్టిన ఖర్చు వృాఎథా అవుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించిందు.కమిషన్ల కోసం, పర్సంటేజీల కోసం టెండర్లు పిలిచి, ఎక్కడో చేవెళ్ల కాడ తవ్వా రో నీళ్లు తీసేకాడ తవ్వరు, ఎక్కడో పోయి తవ్వుతారు. తప్పు చేసింది మీరు, మీరు చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం వైయస్ ప్రభుత్వం 2008లో శంఖుస్థాపన చేసారు. 4ఏళ్లలో పూర్తి అవుతుంది అన్నరు. ఏడేండ్లు అధికారంలో ఉండి కనీసం అంతర్ రాష్ట్ర ఒప్పంద చేయలేదు సిగ్గులేదు, తలకాయ ఎక్కడ పెట్టుకుంటరు ఉత్తం సర్వే మొబిలేజేషన్ అడ్వాన్స్ పేరిట 1426 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు160 కోట్ల ల్యాండ్ అక్విజేషన్ కోసం ఖర్చు చేసారన్నారు. ఏడాదిన్నర పాలనలో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చినవు అసెంబ్లీని కూడా తప్పు దోవ పట్టినవు, తెలంగాణ నీటి పారుదల శాఖ ఎంత దీన స్థితిలో ఉందంటే, 30 ఇఎన్సీ, సీఈ పోస్టుల్లో 15 పోస్టులు ఖాళీ, 57 సూపరింటెండ్ ఇంజినీర్ల పోస్టులకు గాను 40 ఖాళీ ఉన్నయి. సెక్షన్ 3 నదీ జలాల మీద ట్రిబ్యునల్ లో వాదనలు జరుగుతుంటే, పూర్తి స్థాయి సీఈ, ఎస్ ఇ లేదు, డిప్యూటీ ఇఇ, మాత్రమే హాజరవుతున్నడు. వారికి వారికి ఫ్లైట్ చార్జీలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు మీద క్యాబినెట్ లో కాకుంటే ఏఐసీసీలో చర్చించు మేం భయపడం అని అన్నారు.తమ్మిడిహెట్టి దగ్గర కట్టి తీరుతా అన్నడు, ఏడాదిన్నర అవుతున్నది తట్టెడు మట్టి కూడా తీయలేదు, ఇప్పటికైనా మేడిగడ్డను రిపేర్ చేసి, రైతులకు న్యాయం చేయిండి అని డిమాండ్ చేశారు.

## డీజీపీ రేసులో 8 మంది

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు 8 మంది పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ డిజిపి రేసులో ఐపీఎస్ ఆఫీసర్లు పోటీలో ఉన్నట్టు తెలుస్తుంది. రవి గుప్తా (1990 బ్యాచ్), సీవీ ఆనంద్ (1991 బ్యాచ్), డా. జితేందర్ (1992 బ్యాచ్), ఆప్టే వినాయక్ ప్రభాకర్ (1994 బ్యాచ్), కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి (1994 బ్యాచ్), బి. శివధర్ రెడ్డి (1994 బ్యాచ్), డా. సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్), శిఖా గోయల్ (1994 బ్యాచ్) పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం.అర్హతల ఆధారంగా జాబితా నుంచి ముగ్గురి పేర్లను సూచిస్తూ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్న యూపీఎస్సీ

ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతున్న డా.జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ చేస్తారు. కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా ఈ ఏడాది డిసెంబర్ 19న పదవీ విరమణ. సీవీ ఆనంద్ 2028 జూన్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్, బి. శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28, డా. సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30, శిఖాగోయల్ 2029 మార్చి వరకు సర్వీస్ వరకు కొనసాగుతారు. అయితే ప్రభుత్వం బిజెపిని ఎవరు నియమిస్తుందో ఎదురు చూడాలి.

## ప్రధాని పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాట్లు

● 64 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు ● 6 వేల మంది పోలీసులతో బందోబస్తు ● అమరావతి చేరుకున్న కేంద్ర రక్షణ బృందాలు ● హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను వునః ప్రారంభించేందుకు అమరావతి రానున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం రాష్ట్ర హోమ్ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలవూడి అనిత , జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ పరిశీలించారు. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలను మంత్రి కి వివరించారు. 64 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని , పోలీసులతో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని హోమ్ మంత్రికి తెలిపారు. అనంతరం రాష్ట్ర హోమ్ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలవూడి అనిత మీడియా వారితో మాట్లాడుతూ మే 2 వ తేదిన గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడి అమరావతి పనుల వున:ప్రారంభోత్సవానికి రావడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమానికి సంబంధించి పనులన్ని దాదావు పూర్తి అయ్యాయని , ఆరువేల మంది పోలీసులతో పటిష్ట స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , సీసీ టీవి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కేంద్ర రక్షణ బృాఎందాలు ఇప్పటికే రావడం జరిగిందన్నారు. కార్యక్రమానికి విచ్చేసి విఐపి లకు , ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అమరావతి నిర్మాణం అనేది ఆంధ్ర ప్రజల కల అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన తరువాత అమరావతి రాజధానిగా శంఖుస్థాపన చేసుకుని సచివాలయం , అసెంబ్లీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రజా వేదిక కూల్చివేతతో రాజధాని విధ్వంసానికి చర్యలు మొదలు పెట్టిందన్నారు. మూడు రాజధానులు అని ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించిందన్నారు. కాని రాష్ట్ర ప్రజలు అమరావతి ప్రజలు , అమరావతే రాజధానికి వుండాలని కోరుకున్నారన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి తమ భూములను ఇచ్చిన రైతులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు అమరావతి రాజధానికిగా వుండాలని కాంక్షతో ఈ రోజు ఎంతో వైభవంగా అమరావతి రాజధాని నిర్మాణ పనులను వునః ప్రారంభించుకుంటున్నామంటే ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రుల న్యాయపోరాటం , రాష్ట్ర ప్రజల కష్టం , రైతుల కష్టం , రాజధాని మహిళల ఆవేదన వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి సహకరించడం గొప్ప శుభ పరిణామమన్నారు. అమరావతి వున:నిర్మాణానికి గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారి రావడాన్ని రాష్ట్ర ప్రజలందరూ పండుగ వాతావరణంలో జరుపుకోవడానికి సిద్దంగా వున్నారన్నారు. ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి ఈ రోజు రావడం జరిగిందన్నారు. రాష్ట్రం నలుమూల నుండి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మే 2 వ తేదిన రాజధాని అమరావతి వున: నిర్మాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్ర రాజధాని ఏంటి అని ప్రశ్న వస్తే సమాధానం లేదని , నేడు రాష్ట్ర రాజధాని అమరావతి అనే చెప్పుకునే విధంగా గర్వపడుతున్నామన్నారు. ఇందుకు




దార్శనీయత కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు. రాజధాని వున:నిర్మాణ కార్యక్రమానికి విచ్చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడికి స్వాగతం పలుకుతున్నామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజా , ఆర్ అండ్ బి ఎస్. ఈ శ్రీనివాస మూర్తి , రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గాయపడ్డ మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు సాయంత్రం జీమ్ లో గాయపడ్డారు. జిమ్‌లో వర్క్ అవుట్ చేస్తుండగా కేటీఆర్ వెన్నుముకకు గాయమైంది. ఈ విష యాన్ని కేటీఆర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. తాను గాయపడినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించగా... కోలుకోవ ˇడానికి కొన్ని రోజులు బెడ్ రెస్ట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్టు కేటీఆర్ తెలిపారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

● ఎమ్మెల్యేలు, అధికారులతో గుంటూరులో సమీక్ష ● సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి ● పండుగ వాతావరణంలా అపూర్వ స్వాగతం పలుకుదాం ● పలుచోట్ల నిర్మాణ పనులు పునః ప్రారంభం ● మంచినీరు, భోజన వసతులు పక్కా కల్పించాలి

వున:ప్రారంభించే కార్యక్రమానికి జిల్లా నుంచి తరలివచ్చే ప్రజానికానికి ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్దంగా చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి తెలిపారు.

మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో రాష్ట్ర రోడ్డు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనరు వులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ మేయరు కోవెలమూడి రవీంద్ర, శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్ , అమర్నధ్ రెడ్డి, ఏలూరు సాంబశివరావు, రాష్ట్ర ఏపీఎంఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తో కలసి మే 2వ తేదీన రాజధాని ప్రాంతంలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గనే అభివృాఎద్ధి పనుల వున:నిర్మాణ కార్యక్రమం సభకు జిల్లా నుంచి తరలివచ్చే ప్రజలకు చేపట్టాల్సిన ఏర్పాట్లుపై వివిధ శాఖల అధికారులు, కార్పోరేటర్లు, కూటమి నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణ పనుల వున: ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పండుగ వాతావరణంలో అపూర్వ స్వాగతం పలికే కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేందుకు ఉత్సహంగా ఉన్నారన్నారు. రాజధాని సమీపంలో ఉన్న జిల్లా నుంచే అత్యధికంగా గౌరవ ప్రధాన మంత్రి సభకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వేసవి కాలం దృాఎష్ట్యా అవసరమైన రవాణా, మంచినీరు, భోజనాలు ఏర్పాటు విధులు కేటాయించిన అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. సభకు రాజధాని సమీప నియోజకవర్గాలు ప్రత్తిపాడు, తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నుంచి అత్యధిక మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా రవాణా వాహనాలు సమకూర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సభకు నిర్దేశించిన సమయానికి బస్సులు బయలుదేరేలా, సకాలంలో వారికి భోజనాలు, మంచినీరు, మజ్జిగా అందించేలా పూర్తి స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను సిద్దం చేసుకోవాలన్నారు. కూటమి నాయకులు, క్షేత్ర స్థాయిలోని పార్టీ కేడర్ ను, జిల్లా యంత్రాంగంను సమన్వయం చేసుకుంటూ సభకు విచ్చేసే ప్రజలను సురక్షితంగా ఇంటికి చేరేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

సమన్వయ సమావేశం అనంతరం రాష్ట్ర రోడ్డు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ జగన్ మోహన్ రెడ్డి రాక్షస పాలన తర్వాత నేడు ప్రజా పాలనలో రాజధాని వున:నిర్మాణానికి మద్దతుగా మే 2వ తేదిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభకు ప్రజలంతా పెద్ద ఎత్తున స్వచ్ఛంధంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. అమరావతి రైతుల త్యాగాలు, మనోభావాలు, శ్రమ వృాఎథా కాకూడదనే ప్రజలంతా నాటి రాక్షస పాలనకు చరమగీతం పాడారన్నారు. రాజధానికి 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగాలకు కూటమి ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతుందని, దేశంలో రాజధాని లేని నగరం ఎక్కడా లేదని, రాజధాని వునర్నిర్మాణం కోసమే ప్రజలు కూటమిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి వృాఎథాగా పోకూడదనే ఆలోచనతో తిరిగి ఆయన చేతుల మీదుగా రాజధానిని వున: నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ సభకు గుంటూరు పార్లమెంట్ నుంచే దాదావు 2.25 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమానికి వస్తారని అంచనా వేస్తున్నామని, ముఖ్యంగా రాజధాని సమీపంలోని గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి దాదావు 90 వేల మంది ప్రజలు రానున్నారన్నారు. వేసవి కాలం దృాఎష్ట్యా ప్రధాని సభకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా రవాణా సదుపాయంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడటం, వేసవి కారణంగా తాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలుగుదేశం , జనసేన, బీజేపీ కూటమీ పార్టీల నేతల ఆధ్వర్యంలో ప్రతీ వార్డుకు ఒక ఇన్ ఛార్జ్ ను నియమించి, సభకు తరలివచ్చే ప్రజలకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం 11 గంటల నుంచి సభకు ప్రజలు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. సభకు విచ్చేసే వారిని బస్సుల్లో రవాణా సదుపాయం కల్పించడంతో పాటు ఒక్కొక్కరికి 6 లీటర్ల త్రాగునీరు, ఆహారం, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలంతా స్వచ్ఛంధంగా కదలి వచ్చి పెద్ద ఎత్తున విజయవంతం చేస్తారన్నారు. గౌరవ ప్రధాన మంత్రి సభకు రాష్ట్ర వాప్తంగా దాదావు ఐదు లక్షలు ప్రజలు హాజరుకానున్నారని, దీనికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే రాజధాని వునర్నిర్మాణం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చే ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై రాష్ట్రమంత్ర బీసీ జనార్ధన రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమరావతి అభివృాఎద్ధి పనులను నిలిపివేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే అమరావతిని రాజధానిగా వున:నిర్మాణం చేయడానికి పెద్ద ఎత్తున అభివృాఎద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మానవనరులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యులు వురంధరేశ్వరి సహకారంతో చేపడుతున్నారన్నారు. జిల్లా యంత్రాంగం తో కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో సభలకు తరలి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మే 2వ తేదిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజదాని వున:నిర్మాణ కార్యక్రమం సభను విజయవంతం చేయటానికి పెద్ద ఎత్తున తరలివచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించటానికి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. వేసవి కాలం దృాఎష్ట్యా సభకు తరలివచ్చే ప్రజలకు అవసరమైన రవాణా వాహనాలు, మంచినీరు, మజ్జిగ, భోజన సౌకర్యాల కల్పనకు జిల్లా యంత్రాంగం, కూటమి నాయకుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిను రూపొందిచంటం జరిగిందన్నారు. రాజదాని ప్రాంతంలో భాగమైన గుంటూరు జిల్లా నుంచే అత్యధిక మంది సభకు హాజరు కానున్నారన్నారు. గత ప్రభుత్వం అమరావతిని రాజధాని కాకుండా చేయటానికి అనేక కుట్రలు చేసిందని, అందువలన కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాజధాని వున: నిర్మాణ సభకు పెద్ద ఎత్తున పాల్గోనటానికి ప్రజలు ఎంతో కసిగా ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో గౌరవ ప్రధాన మంత్రి సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయనున్నారన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా ప్రకటించి గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో అభివృాఎద్ధి పనులకు శంకుస్థాపన చేయించారన్నారు. అమరావతిలో అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం భవనాల నిర్మించారని, అధికారుల క్వార్టర్లు నిర్మాణం, రహదారుల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయన్నారు. కానీ దురదృాఎష్టవ శాత్తు ఒక్క ఛాన్స్ అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు ముక్కల రాజధాని పేరుతో అమరావతిలో అభివృాఎద్ధి పనులను ధ్వంసం చేశారన్నారు. అమరావతినే రాజధానిగా అభివృాఎద్ధి చేయాలని ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాన్ని 93 శాతంతో గెలిపించారన్నారు. అమరావతి రాజదానిలో అభివృాఎద్ధి నిర్మాణ పనులను గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదిన వున: ప్రారంభించనున్నారన్నారు. సభలో పాల్గోనటానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన వస్తుందన్నారు. సభకు హాజరయ్యే ప్రజానీకానికి రవాణ, మంచినీరు. బోజన సదుపాయాల్లో ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు, కూటమి నాయకులు సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదిన వున: ప్రారంభించే సభకు అన్ని వర్గాల లక్షలాది మంది ప్రజలు పాల్గొనున్నారన్నారు.

## పి.డి.ఎస్.యూ రాష్ట్ర యూనివర్సిటీల కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్‌గా పి మహేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో యూనివర్సిటీల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.శ్రీకాంత్ పొడపంగి నాగరాజు లు ఈ నూతన యూనివర్సిటీల కోఆర్డినేషన్ కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ కన్వీనర్ గా పి.మహేష్ కమిటీ సభ్యులుగా మంద నవీన్,ఎస్.కే.అసిఫ్, సంతోష్ (ఓ.యూ) అరిజ్ఞ (హెచ్.సి.యు), మర్రి మహేష్, రాజేష్( కే.యూ), సంజయ్ (ఎం.జి.యు), తెలంగాణ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, జేఎన్టీయూ ల నుండి కో ఆప్షన్లుగా 13 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గం ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టింది. యూనివర్సిటీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యూనివర్సిటీకి 1000 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలి. ప్రతి యూనివర్సిటీలో పీజీ విద్యార్థులకు 10,000, పీహెచ్డీ విద్యార్థులకు 15,000 ప్రతినెలా యూనివర్సిటీ ఇవ్వాలి. కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టు ప్రతి జిల్లాకు యూనివర్సిటీని నిర్మాణం చేయాలి. ప్రైవేట్ యూనివర్సిటీలో ఫీజులను నియంత్రించాలి. అన్ని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఓ.యూ లో విడుదల చేసిన నియంతృాఎత్వ సర్కులర్ను వెనక్కి తీసుకోవాలి. హెచ్.సి.యూ మొత్తం భూములను యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాలి. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి.

సమావేశంలో ఈతీర్మానాలు ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 12 ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన యూనివర్సిటీలలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

సూర్య
విజయవాడ
బుధవారం
30 ఏప్రిల్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# జూన్ 25 వరల్డ్ వైడ్‌గా 'ఎన్టీఆర్‌నీల్'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ప్రస్తుతం కెజియఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ నీల్‌తో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. 'ఎన్టీఆర్‌నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో కొన్నిరోజుల ముందు సినిమాను ప్రారంభించారు. అనౌన్స్‌మెంట్ నుంచి సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా మేకర్స్ భారీ బడ్జెట్‌తో అన్‌కాంప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రోజు రోజుకీ క్రేజీ కాంబోలో తెరకెక్కుతోన్న 'ఎన్టీఆర్‌నీల్' మూవీపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. అభిమానులు, ప్రేక్షకులు ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా జూన్25, 2026లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా సినిమా అందరినీ అలరించనుంది. ఎన్టీఆర్‌నీల్ చిత్రంలో తారక్‌ను పవర్‌ఫుల్ పాత్రలో ప్రశాంత్‌నీల్ ఎలా ప్రెజంట్ చేస్తాడో చూడాలని అందరూ ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. గూజ్‌బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ స్టోరీతో రానున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్, ఆడియెన్స్ ఎంతో ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జయిట్ మెంట్‌ను పెంచేలా మేకర్స్ ఓ సరైన విడుదల తేదిని ఎంచుకోవటం విశేషం.



## పూరి కనెక్ట్స్ అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ తో ఇండియన్ సినిమాని మరోసారి షేక్ చేయడానికి సిద్ధంగా వున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ , చార్మీ కౌర్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టబు కీలక పాత్ర పోషించనుంది. ఎక్సయిట్మెంట్ ని మరింత పెంచుతూ, శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్ ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషించడానికి ప్రాజెక్ట్ లోకి



వచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, హై-ఆక్టేన్ పెర్ఫార్మెన్స్‌లతో అదగొట్టే విజయ్ కుమార్ బ్లాక్ బస్టర్ వీర సింహారెడ్డి తర్వాత చేస్తున్న రెండో తెలుగు సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగు సినిమాకి స్ట్రాంగ్ కం బ్యాక్ ఇస్తున్న టబు కథలో చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ఇప్పుడు, విజయ్ కుమార్ ప్రాజెక్ట్‌లోకి రావడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో విడుదల కానుంది.

## 'లెవెన్' గ్రిప్పింగ్ ట్రైలర్




నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎ.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఉలగనాయకన్ కమల్ హాసన్ ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఒక మ్యాసీవ్ ఫైర్ యాక్సిడెంట్ తో మొదలైన ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. 'లాస్ట్ ఇయర్ వైజాగ్‌లో వరుసగా ఎనిమిది హత్యలు జరిగాయి. సీరియల్ కిల్లింగ్స్' అనే ఇంటెన్స్ డైలాగ్ తో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నవీన్ చంద్ర ఆ కేసుని పరిశోధించిన తీరు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. 'సైకో కిల్లర్ విత్ అన్ బిలివబుల్ ఐక్యూ'అనే డైలాగ్ సైకో కిల్లర్ క్యారెక్టర్ చుట్టూ సస్పెన్‌ని మరింతగా పెంచింది.

## షూటింగ్ పూర్తి చేసుకున్న "దీక్ష"

ఆర్. కె. ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, పి. అశోకుమార్ నిర్మాతలుగా, ఆర్ కె గౌడ్ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యరెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం"దీక్ష". లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ నేటితో హైదరాబాద్‌లో పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్‌ను ఇతివృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో, చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్ తో పాటు మైథలాజికల్‌ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్ కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్ లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్ గా నిలుస్తుంది. ఈ చిత్రం లో 5ఫైట్స్ ఉన్నాయి. రోహిత్ శర్మను విలన్ క్యారెక్టర్ తో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. దీక్ష చిత్రం మా బ్యానర్ కు సూపర్ హిట్ అందించే చిత్రం అవుతుంది. త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో మే నెలలో రిలీజ్ చెయ్యడానికి ప్లాన్ చేస్తున్నాము అన్నారు. నటి ఆక్సఖాన్ మాట్లాడుతూ.. దీక్ష సినిమా నా కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రం అవుతుంది. అంత బాగా వచ్చింది మూవీ. నా తోటి నటీనటులందరూ బాగా నటించారు. ఆర్కే ఫిలిమ్స్ బ్యానర్‌లో నటించడం అదృష్టంగా భావిస్తు న్నాను అన్నారు. మా చిత్రాన్ని ప్రేక్షకులందరు చూసి విజయవంతం చెయ్యాలని కోరుతున్నాను అన్నారు.



## 'కిష్కింధపురి' టెర్రిఫిక్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్

యాక్షన్ హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'కిష్కింధపురి'. రీసెంట్ గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనం సృష్టించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై డైనమిక్, ప్యాషినేట్ సాహు గారపాటి నిర్మిస్తున్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న కిష్కింధపురి ఒక యూనిక్ ప్రపంచంలో సెట్ చేయబడింది, అద్భుతమైన హర్రర్-మిస్టరీ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. ఈ చిత్రం ఫస్ట్ గ్లింప్స్ ఇప్పుడు విడుదలైంది. బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఒక హాంటెడ్ హౌస్‌లోకి వెళ్ళడంతో కథ మొదలౌతోంది. "కొన్ని తలుపులు తెరవడానికి వీలు లేదు" అని టీజర్ సూచిస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ "అహం మృత్యువు"అనే డైలాగ్ ని ఇంటెన్స్ గా చెప్పే టెర్రిఫిక్ మూమెంట్‌లో ట్రైలర్ ముగుస్తుంది. ఫస్ట్ గ్లింప్స్ స్పైన్ చిల్లింగ్ ప్రివ్యూను అందిస్తుంది. ఈ మాన్సూన్‌లో ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ ప్రకటించారు. బెల్లంకొండ శ్రీనివాస్ "అహం మృత్యువు" అని ప్రకటించే ఒక అద్భుతమైన మూమెంట్‌లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ చూపించారు. ఇది వెన్నులో వణుకుపుట్టించి. ఈ గ్లింప్స్ టెక్నికల్‌గా విజువల్ వండర్‌గా ఉంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి గ్రిప్పింగ్ కథనం, చిన్మయ్ సలాస్కర్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, సామ్ సి.ఎస్. హంటింగ్ స్కోర్‌తో అదిరిపోయింది.



## 'నిలవే' టీజర్ విడుదల



సినీ ఇండస్ట్రీలో ఎవరి పరిచయం లేదు.. వారెవరో ఎవరికీ తెలియదు. అయితే సినిమా అంటే చెప్పలేనంత ప్రేమ, అభిరుచి, ఉత్సాహం అదే వారిని ముందడుగు వేసేలా చేసింది. తెలుగు సినిమాలో అతి పెద్ద మ్యూజికల్ డ్రామా రూపొందించేలా చేసింది. ఆ చిత్రమే 'నిలవే'. సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన ఈ చిత్రానికి సౌమిత్ రావు మరియు సాయి వెన్నం దర్శకత్వం వహించారు. పిఓవి ఆర్ట్ వ్యూ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తాహెర్ సినీ టెక్‌తో సౌజన్యంతో సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో అర్జున్ (సౌమిత్ రావు) అనే వ్యక్తి, తన ఒంటరి జీవితాన్ని కష్టంగా గడుపుతూ ప్రేమ కోసం తాపత్రయ పడుతూ ఉంటాడు. అలాంటి అతని జీవితంలోకి.. శ్రేయాసి సేన్.. ప్రవేశించి అతని జీవితంలో కొత్త కాంతిని తీసుకొస్తుంది. ఇక టీజర్ మొత్తం.. ఆ అమ్మాయి కోసం అతను ఎంత దూరమైనా వెళ్తారు అనేదాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. "నిలవే" టీజర్ నిడివి కేవలం 155 సెకండ్లు మాత్రమే.. అయినప్పటికీ.. ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంది అనడంలో సందేహం లేదు.

## 'వీక్షణ' పాట విడుదల




ప్రముఖ సంగీత స్వరకర్త ఎమ్.ఎమ్. కీరవాణి ఆశీర్వదించి, హారిక నారాయణ్ స్వరపరిచిన, పాడిన, ప్రదర్శిం చిన "వీక్షణ" అనే తాజా తెలుగు ఇండిపెండెంట్ పాటను విడుదల చేసారు. ప్రస్తుతం హారిక నారాయణన్ తెలుగు సినీ రంగంలో అనేక మంచి చిత్రాలలో విజయవంతమైన పాటలు పాడారు. అలాగే తను తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల సినీ పాటలు కూడా పాడి, మంచి పేరు తెచ్చుకున్నారు. సొంతంగా రచించి, బాణి సమకూర్చి, తనే పాడిన ఒక క్రొత్త ప్రయోగం ఈ పాట. ప్రణవ్ చాగంటి ద్వారా శక్తివంతమైన ర్యాప్‌ను అందించి, 24 ఫ్లిక్స్ బ్యానర్‌పై జితేంద్ర గంజి మరియు వంశీ మొరుసుపల్లి నిర్మించిన వీక్షణ ఒక లోతైన భావోద్వేగ అనుభవాన్ని అంది స్తుంది. మనం చూసే విధానంలో చిన్న మార్పు కూడా అద్భుతమైన మార్పును ఎలా సృష్టిస్తుందో చూపిస్తుంది "వీక్షణ".

## ఎక్కువ హైట్ కూడా ప్రాబ్లమే

టాలీవుడ్‌లోకి 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది మీనాక్షిచౌదరి. తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన నటించి ప్రస్తుతం ఫుల్ జోష్ లో దూసుకుపోతుంది. రవితేజతో చేసిన ఖిలాడీ సినిమా డిజాస్టర్ కాగా.. అడివి శేష్ సరసన కనిపించిన హిట్ 2 బ్లాక్ బస్టర్ అయింది. ఆ తర్వాత మహేష్ సరసన గుంటూరు కారంలో నటించింది. ఇక గతేడాది చివర్లో లక్కీ భాస్కర్ సిని మాతో హిట్ అందుకున్న మీనాక్షి, ఈ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాంతో మరో బ్లాక్ బస్టర్‌ను అందుకుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో పలు సినిమాలతో బిజీగా ఉంది. రీసెంట్ గానే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ పలు షాకింగ్ కామెంట్స్ చేసింది. తన కెరీర్ ఆరంభం గురించి, తన బాల్యం గురించి మాట్లాడుతూనే.. చిన్నతనంలో ఇతరులతో మాట్లాడేం దుకు ఇబ్బంది పడ్డానని ఓపెన్ అయ్యింది. అంతే కాకుండా కాలేజీ రోజుల్లో ఆ సమస్యతో బాధపడ్డానని చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మీనాక్షీ చౌదరి మాట్లాడుతూ.. కాలేజ్ రోజుల్లోనే తన ఎత్తు 6.2 ఉండేదని.. దాంతో చాలా మంది అమ్మాయిలతో పోల్చితే ఎక్కువగా ఉండేదాన్ని అంటూ తెలిపింది.



## స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న స్టార్ హీరో సూర్య

హీరో విజయ్ దేవరకొండ ఫ్యాషన్ బ్రాండ్ రౌడీ వేర్ సామాన్యుల నుంచి స్టార్ హీరోల దాకా అందరికీ ఫేవరేట్ క్లాత్ బ్రాండ్ గా మారుతోంది. స్టార్ హీరో సూర్య రౌడీ వేర్ పోలో టీ షర్ట్సు ధరించి స్టైలిష్ లుక్స్‌తో



ఆకట్టుకుంటు న్నారు. రౌడీ వేర్ టీ షర్ట్స్‌తో సూర్య తన కొత్త సినిమా రెట్రో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సూర్య, విజయ్ దేవరకొండ మధ్య మంచి అనుబంధం ఉంది. ఇటీవల రెట్రో ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ పాల్గొని మూవీ సూపర్ హిట్ కావాలని విష్ చేశారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన రెట్రో మూవీ మే 1న థియేటర్స్ లోకి రాబోతోంది. సితార డిస్ట్రిబ్యూషన్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.

## కాశ్మీర్ షూటింగ్‌లో నభా నటేష్

పహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి తన మనసుకు ఎంతో బాధ కలిగించిందని చెప్పింది హీరోయిన్ నభా నటేష్. ఉగ్రదాదులు హేయమైన చర్య అని దేశమంతా బాధితులకు సంఘీభావంగా ఉంటా



మని నభా పేర్కొంది. అందమైన పహాల్గాంలో తాను షూటింగ్ చేశానని, అందమైన అహ్లాదకరమైన ప్రదేశమని నభా నటేష్ తెలిపింది. పహాల్గాంలో షూటింగ్ చేసిన జ్ఞాపకాలను ఆమె షేర్ చేసుకుంది. నభా నటేష్ స్పందిస్తూ – పహాల్గాం బ్యూటిఫుల్ ప్లేస్. అక్కడ నేను నటించిన డార్లింగ్ మూవీ షూటింగ్ చేశాం. చుట్టూ 5 కిలోమీటర్ల మేర అందమైన లొకేషన్స్ లో చిత్రీకరణ జరిపాం. భూతల స్వర్గమైన పహాల్గాంలో ఉగ్రదాడి జరపడం హేయమైన చర్య. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఇలాంటి దాడులు జరిగాక ఫిలింమేకర్స్ పహాల్గాం వెళ్లాలంటే ఆలోచిస్తారు. స్థానిక ప్రజలు చాలా మంచివారు, మా టీమ్ కు స్నేహితులుగా మారిపోయారు. పహాల్గాం దాడి ఘటన గురించి వినగానే నాకు అక్కడ షూటింగ్ చేసిన రోజులన్నీ కళ్లముందు తిరిగాయి అని చెప్పింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.